



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 276 | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## పీఎం మోడీతో దక్షిణకొరియా అధ్యక్షుడు భేటీ

హైదరాబాద్- సూర్య వాస్తవం:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలో ప్రతినిధి బృంద స్థాయి చర్చలు సాగుతున్నాయి.రాజ్‌ఘాట్‌లో లాంఛనప్రాయ స్వాగతం, నివాళుల అనంతరం జరిగిన ఈ చర్చలలో, పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల నేపథ్యంలో సముద్ర మార్గాల భద్రత, ఏఐ, - మిగతా 2లో..

## లోయలో పడ్డ బస్సు.. 15 మంది మృతి

హైదరాబాద్- సూర్య వాస్తవం:

జమ్మూకాశ్మీర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. రామ్‌నగర్ నుంచి ఉధంపూర్‌కు వెళ్తున్న బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 15 మంది చనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు లోయలో పడినట్లుగా తెలుస్తోంది. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో రామ్‌నగర్ నుంచి ఉధంపూర్‌కు వెళుతుండగా బస్సు - మిగతా 2లో..





## అన్నాడిఎంకె ద్వారా తమిళనాడును పాలించడానికి ఆర్‌ఎస్‌ఎస్ యత్నం

- కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ

చెన్నై - సూర్య వాస్తవం:

అన్నాడిఎంకె ద్వారా తమిళనాడును పాలించడానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ నుంచి - మిగతా 2లో..



## డిజిటల్ అరెస్టుల కేసుల్లో చదువుకున్నవారే మోసపోతున్నారు

- చీఫ్ జస్టిస్ ఆందోళన

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం


డిజిటల్ అరెస్టుల కేసుల్లో బాగా చదువుకున్నవారే మోసపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోందని భారత చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఇటువంటి కేసుల్లో ఇటీవల ఒక వృద్ధురాలు తన రిటైర్‌మెంట్ ప్రయోజనాలన్నింటినీ కోల్పోవడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. డిజిటల్ అరెస్టుకు సంబంధించిన బాధితుల సుమోటో కేసును అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి బెంచ్ ముందు - మిగతా 2లో..

# పెన్షన్ల రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ

- వచ్చే పార్లమెంటు సెషన్‌లోనే బిల్లు ?
- పీఎఫ్ ఆర్‌డీఏ చట్టంలో సవరణలకు కసరత్తు
- బీమా రంగంలాగే పెన్షన్ల రంగంలోకి ఎఫ్‌డీఐలు
- పీఎఫ్ ఆర్‌డీఏ నుంచి ఎన్‌పీఎస్ ట్రస్ట్‌ను వేరుచేయాలనే ప్రతిపాదన
- 15 మంది నిపుణులతో ఎన్‌పీఎస్ ట్రస్ట్ పర్యవేక్షణ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పెన్షన్ రంగంలో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచాలని సర్కారు భావిస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనతో కూడిన బిల్లును వచ్చే (జులై లేదా ఆగస్టు) పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే బీమా రంగంలోకి 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశాన్ని కల్పించిన సర్కారు, ఇప్పుడు పెన్షన్ల



రంగంలోనూ అదే తరహా సంస్కరణ చేసే దిశగా అడుగులు వేస్తోంది. బీమా రంగంలోకి ఎఫ్‌డీఐల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచే బిల్లును గత సంవత్సరమే పార్లమెంటు ఆమోదించింది. అంతకంటే ముందు 2015లో బీమా చట్టం -- 1938లో కీలక సవరణలు చేసి, బీమా రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 49 శాతం నుంచి - మిగతా 2లో..



## నిరుద్యోగ సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం

- కారుణ్య నియామకాల పెరుగుదలపై హైకోర్టు వ్యాఖ్య

అమరావతి - సూర్య వాస్తవం:

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తుందని హైకోర్టు వాఖ్యానించింది. కారుణ్య నియామకాల సంఖ్య పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. 2014 నుంచి ఇప్పటి వరకు మొత్తం 20,801 ఉద్యోగాలను ఈ విధానంలో భర్తీ చేసినట్లు గుర్తించింది. ఏటా సగటున రెండు వేల నియామకాలు జరుగుతున్నాయని, ఇది ప్రభుత్వ సాధారణ నియామకాల కంటే అధికమని వ్యాఖ్యానించింది. దీనివల్ల - మిగతా 2లో..

## రూ.56 కోట్ల సిఎంఆర్‌ఎఫ్ నిధులు విడుదల

-- ఫైల్‌పై సీఎం చంద్రబాబు సంతకం

అమరావతి - సూర్యవాస్తవం

తన పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.56.39 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) నిధులను సోమవారం - మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- పుట్టినరోజున కృష్ణగిరి జిల్లా తళ్లిలో భారీ బహిరంగ సభ
- ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు
- అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు

అమరావతి - సూర్యవాస్తవం

డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే ఎపిలో విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్‌డిఎ తరపున సిఎం చంద్రబాబు తమిళనాడులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కోయంబత్తూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్



బిల్లులను వ్యతిరేకించిన డిఎంకె, ఇండియా బ్లాక్ పార్టీలు మహిళలనే ఓడించాయని ఆరోపించారు. - మిగతా 2లో..

## ఎట్లొస్తారో చూస్తాం..

- ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం
- వచ్చే ఎన్నికల్లో చూస్కుందాం
- ఔర్ ఏక్‌బార్ కాంగ్రెస్ సర్కార్
- ఎవరడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం
- భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం
- ప్రజాపాలన ఎందుకు పోవాలో జీవన్‌రెడ్డే చెప్పాలి
- రైతు ఉత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ - సూర్య వాస్తవం

'వచ్చే ఎన్నికల్లో నువ్వో.. నేనో... తేల్చుకుందాం రా.. కేసీఆర్...' అంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'ప్రజాపాలన పోవాలి.. కేసీఆర్ రావాలి... అంటూ ఓ పెద్ద మనిషి అంటున్నారు...మా పాలన ఎందుకు పోవాలి? పాపాల భైరవుడి లాంటి కేసీఆర్ ఎందుకు రావాలో ఆయనే చెప్పాలి...' అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రతిపక్షహోదా కూడా ఊడగొట్టకపోతే తన పేరు మార్చుకుంటానంటూ ఆయన శపథం చేశారు. ఔర్ ఏక్‌బార్ కాంగ్రెస్ సర్కార్ అంటూ నినదించారు. ఎవరడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం...భారీ మెజార్టీతో మువ్వన్నెల జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లిలో నిర్వహించిన 'ప్రజాపాలన-రైతు ఉత్సవాల' బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సభావేదిక నుంచి - మిగతా 2లో..

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## లోయలో పడ్డ బస్సు.. 15 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

లోయలో పడిపోయింది. సంఘటనా స్థలిలో 15 మంది చనిపోగా.. క్షతగాత్రులను అస్పత్రికి తరలించారు. పోలీసులు, సైన్యం సహాయ చర్యలు చేపట్టారు. అయితే కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రమాదంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. తాను జిల్లా అధికారులతో మాట్లాడానని.. తీవ్రంగా గాయపడిన వారిని విమానంలో తరలించే ఏర్పాట్లతో సహా సాధ్యమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లుగా జితేంద్ర సింగ్ తెలిపారు. స్థానిక యంత్రాంగంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లుగా చెప్పారు.

## పీఎం మోడీతో దక్షిణకొరియా అధ్యక్షుడు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కీలక ఖనిజ సరఫరా గొలుసులపై ప్రధానంగా దృష్టి సారించారు. అంతకు ముందు దక్షిణ కొరియా నాయకుడికి రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో లాంఛనప్రాయ స్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి మోదీ ఆయనకు స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో ఇరు దేశాల జాతీయ జెండాలను ఊపుతూ ఉత్సాహభరితమైన ప్రదర్శన ఇచ్చారు. దక్షిణ కొరియా రాష్ట్రపతి, ప్రథమ మహిళ మూడు రోజుల అధికారిక పర్యటన భాగంగా ఆదివారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా వారికి స్వాగతం పలికారు.

## అన్నాడిఎంకె ద్వారా తమిళనాడును పాలించడానికి ఆర్ఎస్ఎస్ యత్నం

(మొదటి పేజీ తరువాయి)

తమిళ భాషను, సంస్కృతిని, చరిత్రను డిఎంకె, కాంగ్రెస్ వాటి మిత్రపక్షాలు కాపాడుతున్నాయని రాహుల్‌గాంధీ తెలిపారు. దేశంలోని మిగతా ప్రాంతాలకు తమిళనాడు ఒక ప్రగతిశీల దృక్పథాన్ని చూపించిందని, తమిళనాడులో రాజకీయాలు సామాజిక న్యాయంతో మిళతమై ఉంటాయని రాహుల్‌గాంధీ తెలిపారు. రాష్ట్రంలోని కన్యాకుమారి జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్‌పిఎ) అభ్యర్థులకు మద్దతుగా రాహుల్‌గాంధీ సోమవారం ప్రచారం నిర్వహించారు. మండైకాడులోని ఒక కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రచారసభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. కన్యాకుమారి నుంచే తన భారత్ జోడో యాత్ర ప్రారంభమయిందని రాహుల్ గుర్తు చేసుకున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లతో కాంగ్రెస్ సైద్ధాంతిక పోరాటం చేస్తుందని అన్నారు. దేశంలోని ప్రతీ రాష్ట్రానికి దాని స్వంతవాణి, ప్రాతినిధ్యం ఉండాలని, రాష్ట్రాల భాష, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేయకూడదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కానీ, బిజెపికి ఈ దృక్పథం లేదని విమర్శించారు. ఒకే సంప్రదాయం, ఒకే భాష, ఒకే చరిత్ర అనే ఆధిపత్యాన్ని చెలాయించాలని బిజెపి కోరుకుంటుందని రాహుల్‌గాంధీ తెలిపారు. గతంలో అన్నాడిఎంకెలో ఉత్తమ నాయకులు ఉండేవారని, కానీ ఆ పార్టీ ఇప్పుడు డొల్లగా మారి, తమిళనాడులోకి బిజెపి ప్రవేశించడానికి ఒక సాధనంగా మారిందని రాహుల్‌గాంధీ విమర్శించారు.

## నిరుద్యోగ సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగ యువతకు అవకాశాలు దెబ్బతింటున్నాయని అభిప్రాయపడింది. కారుణ్య నియామకం అనేది కేవలం అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాన్ని ఆదుకునే మినహాయింపేనని చెప్పింది. ఒకే కుటుంబంలో మూడో తరానికి చెందినవారికి కూడా ఈ కోటాలో ఉద్యోగాలు లభిస్తున్న ఉదాహరణలు ఉన్నాయని హైకోర్టు పేర్కొంది. ఉద్యోగి మరణంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మాత్రమే ఇలాంటి నియామకాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. నియంత్రణ లేకుండా కారుణ్య నియామకాలు కొనసాగితే ప్రతిభావంతులైన నిరుద్యోగ యువత అవకాశాలు తగ్గిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. కారుణ్య నియామకాలపై మూడు నెలల్లోగా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించింది. కుటుంబ ఆర్థిక స్థితి అంచనా, ఉద్యోగానికి బదులుగా ఎక్స్‌గ్రేషియా చెల్లింపు, అవసరమైతే తాత్కాలిక లేదా అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉపాధి కల్పన వంటి అంశాలను అందులో చేర్చాలని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ న్యాపతి విజరు తీర్పు చెప్పారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామానికి చెందిన గ్రంథాలయ సహాయకుడు పెంచలయ్య మరణంతో ఈ వివాదం ప్రారంభమైంది. ఆయన కుమార్తె సుజన కారుణ్య నియామకం కోరుతూ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ సందర్భంగా వివిధ శాఖల నుంచి గణాంకాలను సేకరించిన కోర్టు వాటిని పరిశీలించి ఈ తీర్పు వెలువరించింది. ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల విషయంలో కూడా కోర్టు మార్పులు, సూచనలు చేసింది. 2017లో జారీ చేసిన జిఓ ప్రస్తుత జీవన వ్యయాలకు సరిపడదని పేర్కొంది. మరణించిన ఉద్యోగి చివరి వేతనం, మిగిలిన సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకుని ఎక్స్‌గ్రేషియాను నిర్ణయించాలని తెలిపింది. అలాగే ఉద్యోగిపై ఆధారపడిన వారి పరిధిని కఠినంగా నిర్వచించాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది.

## రూ.56 కోట్ల సిఎంఆర్ఎఫ్ నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేశారు. విజయవాడలో అన్న క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకున్న అనంతరం రోడ్డు మార్గం ద్వారా గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటున్న సమయంలో ఇందుకు సంబంధించిన దస్త్రంపై ఆయన సంతకం చేశారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొంది సిఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న 7,074 మందికి సంబంధించిన రూ.56.39 కోట్లను విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో సిఎంఆర్ఎఫ్ ద్వారా 1,43,312 మంది లబ్ధిదారులకు రూ.1,298.33 కోట్లు అందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది.

## పెన్షన్ల రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ

(మొదటి పేజీ తరువాయి)

74 శాతానికి పెంచారు.

**వర్షాకాల సెషన్ లేదా శీతాకాల సెషన్**

ప్రస్తుతానికి భారత్‌లోని పెన్షన్ ఫండ్లలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై పరిమితి 49 శాతం ఉంది. దీన్ని 100 శాతానికి పెంచేందుకుగానూ ఈమేరకు 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ ఆర్‌డీఏ ) చట్టం -- 2013'లో పలు సవరణలను ప్రతిపాదించనున్నారు. ప్రభుత్వ వర్గాల నుంచి అనుమతులు లభించే వేగాన్ని బట్టి ఈ ఏడాది పార్లమెంటు వర్షాకాల సెషన్ లేదా శీతాకాల సెషన్‌లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి.

**ఎన్‌పీఎస్ ట్రస్ట్‌ను వేరుచేసే ప్రతిపాదన**

భారత పౌరులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతను కల్పించేందుకు నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)ను భారత ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇదొక స్వచ్ఛంద, దీర్ఘకాలిక పదవీ విరమణ పొదుపు పథకం. దీన్ని పీఎఫ్ ఆర్‌డీఏ సంస్థ నియంత్రిస్తుంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్ అనేది ఒక పెన్షన్ పథకం. కేవలం దీన్ని పర్యవేక్షించడానికి పీఎఫ్ ఆర్‌డీఏ ఏర్పాటుచేసిన ప్రత్యేక విభాగమే నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్ (ఎన్‌పీఎస్ ట్రస్టు ). పీఎఫ్ ఆర్‌డీఏ పరిధి నుంచి నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్‌ను వేరు చేయాలనే సవరణ కూడా ప్రతిపాదిత పెన్షన్ బిల్లులో ఉంటుందని తెలుస్తోంది.

**ఛారిటబుల్ ట్రస్టు లేదా కంపెనీగా ఎన్‌పీఎస్ ట్రస్ట్**

ప్రస్తుతానికి నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్‌కు సంబంధించిన అధికారాలు, విధులు, బాధ్యతలకు 'పీఎఫ్ ఆర్‌డీఏ (నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్) రెగ్యులేషన్స్ -- 2015'లోని నిబంధనలు దిశానిర్దేశం చేస్తున్నాయి. ఇకపై ప్రత్యేక ఛారిటబుల్ ట్రస్టుగా లేదా కంపెనీల చట్టం ప్రకారం ఎన్‌పీఎస్ ట్రస్ట్ పనిచేసేలా సవరణను పెన్షన్ బిల్లులో ప్రభుత్వం ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. భారత పెన్షన్ రంగ నియంత్రణ సంస్థ పీఎఫ్ ఆర్‌డీఏతో సంబంధం లేకుండా స్వతంత్రంగా పనిచేసేలా ఎన్‌పీఎస్ ట్రస్టును మార్చాలని సర్కారు యోచిస్తోంది. దాని నిర్వహణ కోసం 15 మంది నిపుణులతో కూడిన ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేస్తారని సమాచారం. ఎన్‌పీఎస్ ట్రస్టుకు సమకూరే నిధుల్లో సింహ భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచే లభిస్తుంటుంది. అందుకే ఎన్‌పీఎస్ ట్రస్టును నియంత్రించే 15 మంది నిపుణుల్లో మెజారిటీ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచే ఉంటారని చెబుతున్నారు.

**ఏమిటీ పీఎఫ్ ఆర్‌డీఏ?**

భారత ప్రభుత్వం 2003 ఆగస్టు 23న పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి సంస్థ (పీఎఫ్ ఆర్‌డీఏ)ను ఏర్పాటు చేసింది. దీనితో ముడిపడిన చట్టాన్ని 2013లో పార్లమెంటు ఆమోదించింది. ఇది 2014 ఫిబ్రవరి 1 నుంచి పూర్తిస్థాయి చట్టబద్ధమైన సంస్థగా అందుబాటులోకి వచ్చింది. భారతదేశంలో పెన్షన్ వ్యవస్థను ఆధునీకరించడానికి, పారదర్శకంగా మార్చడానికి దీన్ని ఏర్పాటు చేశారు. పీఎఫ్ ఆర్‌డీఏ అనేది పింఛను పథకాలను క్రమబద్ధీకరించడంతో పాటు వాటి ఆరోగ్యకరమైన అభివృద్ధిని ప్రోత్సహించింది. ప్రభుత్వ ఉద్యోగుల కోసం 2004 జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చిన నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్)ను సైతం పీఎఫ్ ఆర్‌డీఏ పర్యవేక్షిస్తోంది. పెన్షన్ ఫండ్లలో ప్రజలు దాచుకున్న సొమ్ముకు రక్షణ కల్పిస్తోంది. మోసాలు జరగకుండా చూస్తోంది. అసంఘటిత రంగ కార్మికులతో సహా అందరికీ పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం అందేలా అటల్ పెన్షన్ యోజన లాంటి కొత్త పథకాలను అమలు చేస్తోంది. పెన్షన్ నిధులు ఎక్కడ పెట్టుబడి పెట్టాలో నియమాలు రూపొందించి, చందాదారులకు మంచి లాభాలు వచ్చేలా పీఎఫ్ ఆర్‌డీఏ వ్యూహరచనలు చేస్తోంది.

**ఓపీఎస్ నుంచి ఎన్‌పీఎస్ దిశగా**

భారత ప్రభుత్వం ప్రస్తుతం పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) నుంచి నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) వైపుగా అడుగులు వేస్తోంది. పాత పెన్షన్ స్కీం ప్రకారం పీఎఫ్ చందాదారులకు ప్రయోజనాన్ని కల్పించే విషయంలో పూర్తి బాధ్యత ప్రభుత్వానికే ఉంటుంది. కానీ ఎన్‌పీఎస్‌లో ప్రయోజనం కల్పించే విషయంలో ప్రభుత్వం కంటే చందాదారుడి నిర్ణయాలు, మార్కెట్ పనితీరు పాత్రే ఎక్కువగా ఉంటాయి.

అంటే ఎన్‌పీఎస్‌లో చందాదారుడి బాధ్యత పెరిగింది. ఎన్‌పీఎస్‌లో ప్రభుత్వం కేవలం నిర్ణీత వాటాను మాత్రమే అందిస్తుంది. కానీ రిటైర్మెంట్ తర్వాత, చందాదారుడికి అంతే పెన్షన్ వస్తుందనే గ్యారంటీని ఇవ్వదు. ఎందుకంటే ఎన్‌పీఎస్‌లోని చందాదారుల డబ్బును స్టాక్ మార్కెట్, బాండ్లలో పెట్టుబడి పెడతారు. ఎన్‌పీఎస్‌లోని చందాదారులు తమ డబ్బును ఏ సంస్థ నిర్వహించాలో స్వయంగా నిర్ణయించుకోవాలి. పీఎఫ్ డబ్బులో ఎంత శాతం షేర్ మార్కెట్‌లో ఉండాలి, ఎంత శాతం సేఫ్ బాండ్లలో ఉండాలి అనేది కూడా చందాదారులే డిసైడ్ చేసుకోవాలి. చందాదారుల నిర్ణయం తప్పు అయితే, వచ్చే నష్టానికి వారే బాధ్యులుగా పరిగణించనున్నది. దీనిపై ఉద్యోగ, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

## ఎట్లొస్తారో చూస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పైనా, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆనాడు డీఎస్, వైఎస్ జోడెద్దుల్లా పని చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. అదే మాదిరిగా పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు కార్యకర్తల సహకారంతో తాను రెండోసారి పార్టీని అధికారంలోకి తీసుకొస్తానని వ్యాఖ్యానించారు. తద్వారా చరిత్రను తిరగరాస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ ఓటమి తప్పదని, అది జగిత్యాలతోనే ప్రారంభమవుతుందని హెచ్చరించారు. ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని గుర్తు చేశారు. చివరికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కేసీఆర్‌కు ఘోరీ కట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ ఘోరీ మీద కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని హెచ్చరించారు.

లక్షలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్ జెండా మోస్తే.. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. పార్టీ మారిన జీవన్‌రెడ్డి చరిత్రతోపాటు ఆయన వెనకున్న మచ్చలన్నీ తనకు తెలుసునని ఎద్దేవా చేశారు. 40 ఏండ్లపాటు ఆయన కాంగ్రెస్ నుంచి తన కుటుంబానికి ఎన్నో పదవులు ఇచ్చుకున్నారని గుర్తు చేశారు. 14 సార్లు కాంగ్రెస్ బీ ఫామ్ ఇస్తే.. మోసం చేసి వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయినప్పటికీ ఆయనకు కాంగ్రెస్ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి గౌరవించిందని తెలిపారు. పదవి లేకుండా ఏడాదిపాటు ఉండలేకపోయిన జీవన్‌రెడ్డి కార్యకర్తల గుండెలమీద తన్ని శత్రువు పంచన చేరారని దుయ్యబట్టారు. ఏడాదిపాటు పదవి లేకపోతే ఉండలేరా? అని ప్రశ్నించారు. ఒక నాయకుడికి పదవి రాకపోతే.. ప్రజా ప్రభుత్వం పోవాలా? అని జీవన్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెడితే పెండ్లి దప్పు.. పెట్టకపోతే చావు దప్పు కొడతావా? అని నిలదీశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 70వేల ఉద్యోగాలు ఇచ్చాం. వరి వేస్తే ఉరే అంటూ కేసీఆర్ చెప్పి.. ఆయన పొలంలో వరి పండించుకుని క్వింటాకు రూ. 4,200 చొప్పున అమ్ముకున్నారు. కాంగ్రెస్ రైతు భరోసా ఇచ్చింది. రెండు లక్షల రుణమాఫీ చేసింది. 2.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి... దేశంలో నెంబర్ వన్‌గా నిలిచింది. పేదలకు సన్న బియ్యం తినిపిస్తున్నాం.

నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నాం. రెండు వందల యూనిట్ల కరెంట్ ఇస్తున్నం...' ఇవన్నీ ఇస్తున్నందుకే ప్రజా పాలన పోవాలా? అని ప్రశ్నించారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని సీఎం తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చింది కూడా తమ పార్టీయేనని చెప్పారు. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని వివరించారు. " నేరెళ్లలో ఎస్సీలను ఇసుక లారీలతో తొక్కించినందుకే పాపాల భైరవుడైన కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలనుకుంటున్నారా? బాగున్న సచివాలయాన్ని వాస్తు బాగా లేదనే కారణంతో కూల్చి కొత్తగా కట్టుకు న్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వారికి వచ్చిందా? పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని వారు భావించారు. కటు కోవడానికి పనికిరాని బతుకమ్మ చీరెలను పేదలకు పంచారు.

వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తామని ప్రకటించి.. పదేండ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. అక్కడి అంజన్న గుడికి రూ. 127 కోట్లు, ముక్తేశ్వరాలయం అభివృద్ధి, భద్రచలం దేవాలయ అభివృద్ధి, గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేస్తున్నందుకు కాంగ్రెస్ దిగిపోవాలా? అని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ ప్రకటించిన తాము ఏడాదిలోపే చేసి చూపించామన్నారు. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశామని చెప్పారు. తొలి విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రకటించారు. మిగతా రూ.3,300 కోట్లను కూడా వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. గతంలో అలాంటి ఆలోచన ఎవరికైనా వచ్చిందా? అని సీఎం ఈ సందర్భంగా ప్రశ్నించారు.

మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ బహిరంగ సభలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీ.వివేక్, ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, బలరాం నాయక్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టుల కేసుల్లో చదువుకున్నవారే మోసపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించిన నేపథ్యంలో చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. సుమోటో కేసును మే 12న విచారణకు చేపట్టాల్సిందిగా అటార్నీ జనరల్ బెంచ్‌ను కోరారు. బెంచ్ అందుకు అంగీకరించింది. డిజిటల్ అరెస్టుకు సంబంధించిన సుమోటో కేసును ఒకపక్క సుప్రీం విచారిస్తున్నా ఇలాంటి సంఘటనలు ఆగకుండా వెలుగులోకి వస్తునే వుండడం దురదృష్టకరమని న్యాయవాదుల్లో ఒకరు సిజె సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్‌కు తెలిపారు. సైబర్ నేరాల్లో డిజిటల్ అరెస్టు తరహా నేరాలు బాగా పెరుగుతున్నాయి. లా ఎన్‌ఫోర్స్?మెంట్ అధికారులుగా, కోర్టు అధికారులుగా లేదా ప్రభుత్వ సంస్థల సిబ్బందిగా చెప్పుకుంటూ మోసగాళ్ళు బాధితులను ఆడియో, వీడియో కాల్స్ ద్వారా మాట్లాడుతూ బెదిరిస్తున్నారు. తర్వాత వారిని బందీలుగా చేసి డబ్బు చెల్లించాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నారు. ఇటువంటి డిజిటల్ అరెస్టు కేసుల్లో నష్టపరిహారం అందించేందుకు గానూ ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి ఆర్‌బిఐ, టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ తదితరుల కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఇంతకుముందు సుప్రీం కోరింది.


## డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణాది రాష్ట్రాలకు రావాల్సిన వాటాను డిఎంకె అడ్డుకుందని, డీలిమిటేషన్ ద్వారా 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. తమిళనాడు, ఎపి, కేరళ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు సీట్లు పెరిగి ఉండేవని తెలిపారు. 2027 జనాభా లెక్కల ప్రకారం చేస్తే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. గతంలో ప్రోగ్రెసివ్ రాష్ట్రంగా ఉన్న తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని వ్యాఖ్యానించారు. ఎపి, తమిళనాడు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి పరస్పరం సహకరించుకుని అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతికి తమిళ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, భాష వేరైనా అందరం ద్రవిడులమనే భావనతో కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. గోదావరి నుంచి కావేరి వరకు నీటిని తీసుకెళ్లేలా నదుల అనుసంధానం చేపడతామని పేర్కొన్నారు. గంగా-కావేరి కలయిక లక్ష్యంగా పనిచేస్తామని, దీనికి కేంద్రంలోని మోడీ నాయకత్వం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం నాడు కూడా సిఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు.

## సంపాదకీయం

# హైబ్రీడ్ మోడల్ సాధ్యమా....



లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది.మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు.తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు.

జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జీఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది.మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు.

మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక నేతలతో స్టాలిన్ సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఏకపక్షంగా ముందడుగు వేస్తే, ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే భావన దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రాజ్యసభకు ఊహించని పేర్లు

**విజయవాడ-సూర్య వాస్తవం:**

ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అందుకే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధపడింది. కూటమికి ఏకపక్షంగా బలం ఉండడంతో.. వారి ఖాతాలోనే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు పడనున్నాయి. అయితే ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపికకు శ్రీకారం చుట్టింది కూటమి. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. కానీ ఈసారి కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో సీనియర్లు సైతం పదవులు ఆశిస్తున్నారు.ఏపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అయితే ఇందులో సతీష్ టీడీపీకి చెందిన నేత. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని టిడిపి నాయకత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు టిడిపికి రెండు.. జనసేన, బిజెపికి చెరో ఒక రాజ్యసభ పదవి ఇస్తామన్న ఒప్పందం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన టిడిపికి రెండు పదవులు దక్కనున్నాయి. అందులో ఒక్కటి సానా సతీష్‌కు ఖరారు అయింది. మిగతా పదవి కోసం పార్టీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనూహ్యంగా భారత్ బయోటెక్ అధిపతి ఎల్లా కృష్ణా పేరు వినిపిస్తోంది. మరోవైపు గల్లా జయదేవ్ సైతం




రేసులో ఉన్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు వర్ల రామయ్య పేరు కూడా వినిపిస్తోంది. జూనియర్ల కోటాలో చింతకాయల విజయ్ సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.జనసేనకు సంబంధించి అనేక పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఆది నుంచి ప్రముఖంగా వినిపించిన పేరు లింగమనేని రమేష్. ప్రముఖ పారిశ్రామిక వ్యాప్తంగా ఉన్న ఆయన 2024 ఎన్నికల్లో జనసేనకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. పైగా సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. అయితే మరోవైపు అల్లు అరవింద్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ మొగ్గు మాత్రం లింగమనేని రమేష్ వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. తొలి రాజ్యసభ పదవి జనసేనకు. అందుకే పవన్ కళ్యాణ్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.భారతీయ జనతా పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనే చర్చ నడుస్తోంది. అయితే రాష్ట్రం నుంచి ఆ పార్టీలో ఆశావహులు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఏపీ నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేత అన్నామలైను రాజ్యసభకు పంపిస్తారన్న ప్రచారం ఉంది. ప్రస్తుత తమిళనాడు ఎన్నికల్లో అన్నామలై పోటీ చేయడం లేదు. అందుకే ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఇచ్చి ఆయనను క్యాబినెట్ లోకి తీసుకుంటారన్న టాక్ నడుస్తోంది. మరోవైపు పారిశ్రామిక కోటాలో పరిమళ్ నత్వానికి మరో ఛాన్స్ ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. మరి ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయో చూడాలి.

## మతమార్పిడులకు
# వ్యతిరేకంగా రఘురాముడి గళం

**ఏలూరు-సూర్య వాస్తవం:**

ఏపీ రాజకీయాల్లో రఘురామకృష్ణం రాజు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. గత ఏడేళ్ల పాటు ఆయన పేరు పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యుడయ్యారు. కొద్ది రోజులకే ఆ పార్టీని విభేదించారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపిలో చివరి నిమిషంలో చేరి ఉండి శాసనసభ టికెట్ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ అయ్యారు. అయితే మతమార్పిడిల నిరోధం అనే అంశాన్ని తన రాజకీయ అజెండాగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయం నుంచి ఈ విషయంపై గళం ఎత్తారు ఆయన. ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ క్షేత్రస్థాయిలో హిందూ ధర్మ రక్షణ, మతమార్పిడుల అడ్డుకట్ట దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పదం అవుతున్నారు.తన సొంత నియోజకవర్గంలో శ్రీరామనవమినాడు జరిగిన పరిణామాలు గురించి తెలిసిందే. శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తున్న ఆయనపై దాడి జరిగింది. అయితే దీనిని హిందుత్వవాదులు ముక్తకంఠంతో ఖండించారు. రాజకీయ పార్టీలు సైతం స్పందించాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఈ రామాలయ వివాదాన్ని సీరియస్ గా తీసుకున్న రఘురామకృష్ణంరాజు తన అజెండాను అమలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా జరుగుతున్న మతమార్పిడులను రఘురామకృష్ణంరాజు మాఫియాగా అభివర్ణించారు.



తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోరాటం చేయడం ప్రారంభించారు.రాష్ట్రంలో మతమార్పిడులు అనేవి గత కొన్నేళ్లుగా జరుగుతూ వచ్చాయి. పేదరికంతోపాటు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని సాగుతున్న మార్పిడులపై రఘురామకృష్ణంరాజు గట్టిగానే దృష్టిపెట్టారు. గట్టి హెచ్చరికలు జారీచేశారు. అయితే రఘురామకృష్ణం రాజు రాజకీయ చర్యలను వ్యతిరేకించేవారు ఇప్పుడు ఈ మతమార్పిడిలపై ఆయన చేస్తున్న పోరాటంపై ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. పైగా కూటమి పార్టీలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు రఘురామకృష్ణంరాజు. అయితే ఇప్పుడు ఈ మతమార్పిడులకు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న గళం ఏపీలో విస్తరిస్తోంది. ప్రజల్లో ఆలోచన తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకు రఘురామకృష్ణం రాజు అంటే రాజకీయ కోణంలో ఆలోచించిన వారే ఉండేవారు. అయితే రఘురామకృష్ణం రాజు పై కొంతమంది పాస్టర్లు బాహటంగానే వ్యాఖ్యానించడం ఆయనకు హిందూ సమాజంలో మద్దతు పెరిగేందుకు దోహద పడిందిమతమార్పిడుల విషయంలో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల తరహాలో ఏపీలో కూడా మతమార్పిడిల నిరోధక చట్టం తీసుకురావాలని డిమాండ్ ను రఘురామకృష్ణం రాజు బలంగా వినిపించడం ప్రారంభించారు. బలవంతంగా మతమార్పిడులను చేయడం, అందుకు ప్రలోభాలకు గురిచేయడం వంటి వాటిపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే కూటమిలో కీలకంగా ఉన్నారు రఘురామకృష్ణంరాజు. పైగా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు. ఆపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. మరోవైపు రాష్ట్రంలో హిందూ ఓటు బ్యాంకు ను ఏకీకృతం చేయడంలో రఘురామకృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇది కూటమికి కలిసి వచ్చే అంశం గాను స్పష్టమవుతుంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై హిందూ వ్యతిరేక ముద్ర ఉంది.

## నిరాశ్రయులకు
## దాహం తీర్చిన
# ఐఎంఎం
# మహబూబ్ బాషా

**అనంతపురం - సూర్య వాస్తవం :**

అనంతపురం పట్టణానికి చెందిన అభాగ్యులకు, నిరాశ్రయులకు ఎండ వేడిని ఎదుర్కొంటున్న పెద ప్రజలకు దాహం తీరుస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఐఎంఎం మహబూబ్ బాషా మిత్ర బృందం. ఈ సందర్భంగా ఐఎంఎం మహబూబ్ బాషా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో, అభాగ్యులకు, బాటసారులకు దాహం తీర్చడం గొప్ప మానవీయ కార్యమని అయన తెలిపారు.ఈ రకమైన సేవలు ఎండాకాలంలో దాహంతో ఇబ్బందిపడే నిరుపేదలకు, రోగులకు ఎంతో ఊరటనిస్తాయని అయన అన్నారు.



### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ ఇంచార్జ్



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ నవ్యాంధ్ర రూపశిల్పి అమరావతి సృష్టికర్త , అసాధ్యాలని సుసాధ్యం చేయగల నేర్పరి సంక్షోబాలను తనకు అనుకూలంగా మార్చుకొనే నాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేసాడు .ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా, రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తూ మీరు చేస్తున్న కృషి అభినందనీయం కూటమి స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విషయంలో మీలాంటి నాయకుడు మద్దతు ఎంతో కీలకం. మీ ఆకాంక్ష నెరవేరాలని, చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్రానికి మరిన్ని సేవలందించాలని కోరుకుందాం.రాష్ట్ర భవిష్యత్తు కోసం విభిన్న రాజకీయ శక్తులు ఏకమవ్వడం, అనుభవజ్ఞులైన నాయకత్వాన్ని అంకితభావం గల నాయకులు క్షేత్రస్థాయిలో ఉన్నప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువవుతాయి. జనసేన-తెలుగుదేశం-బీజేపీ కూటమి ఐక్యతతో రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావాలని. ఉరవకొండ నియోజకవర్గం మరింత ప్రగతి పథంలో పయనించాలని. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉపముఖ్య ఓమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు తోడై నవ్యాంధ్రప్రదేశ్ ప్రపంచపటంలో ఆదర్శంగా నిలవాలని.కోరుకుంటున్నానుఅలాగే శస్త్రచికిత్స అనంతరం ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

## షకీనాబీకి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి

**వేంపల్లె-సూర్య వాస్తవం:**వేంపల్లె మండలం పాములూరు గ్రామానికి చెందిన మహబూభాషా మాతృమూర్తి షకీనాబీ సోమ వారం అకస్మాత్తుగా గుండెపోటుతో స్వర్గస్తురా లయ్యారు.ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రఘునాథరెడ్డి,మునిరెడ్డి,షబ్బీర్, చంద్రశేఖర్



రెడ్డి, వెంకట్ స్వామి తదితరులు పాములూరు చేరుకొని షకినాబీకి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు అన్న ప్రకృతి ధర్మాన్ని అనుసరించి షకీనాబీ భౌతికంగా మన నుంచి దూరమైనప్పటికీ ఆవిడ జ్ఞాపకాలు, స్మృతులు నిరంతరం మన చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంటాయ న్నారు.షకినాబీ ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు ఆవిడ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

### ఆర్టీఐకి స్పందించని ఎంపీడీవో కార్యాలయం

## గడువు ముగిసినా సమాచారం లేదు

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

### హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్

**వేముల సూర్య వాస్తవం:** సమాచారం హక్కు చట్టం కింద సమర్పించిన దరఖాస్తుకు స్పందన లేకపోవడంతో వేములలో ఎంపీడీవో కార్యాలయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫిబ్రవరి 21న స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వివిధ అంశాలపై సమాచారం కోరుతూ ఆర్టీఐ దరఖాస్తు సమర్పించినప్పటికీ, చట్టబద్ధ గడువు దాటినా సమాచారం ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి.హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ సోమవారం విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ, ప్రజలకు సమాచారం ఇవ్వడం చట్టబద్ధ హక్కు అని తెలిపారు. గడువు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం సరైంది కాదన్నారు.సమాచారం ఇవ్వడంలో పారదర్శకత లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు..? ఏమి దాచిపెడుతున్నారు..? అంటూ అధికారులను ప్రశ్నించారు.ఇకనైనా వెంటనే పూర్తి వివరాలు వెల్లడించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### గుత్తి పట్టణంగ్రేడ్ 3 నుండి

## గ్రేడ్ 2గా గుత్తి మున్సిపాలిటీ మార్పు

**గుత్తి సూర్య వాస్తవం:** గుత్తి గుంతకల్లు నియోజకవర్గ శాస న సభ్యులు గుమ్మనూరు జయరాం సహకారంతో గుత్తి పురపాలక సంఘమును గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 ము న్సిపాలిటీగా మార్చుతూ ఆంధ్ర ప్రదే శ్ రాష్ట్ర ప్రభుత్వం వారు




జి.ఓఎమ్. ఎస్ నెం.84,తేది 20.04.2026,ఎం ఎ డయు డి(జి ) డిపార్ట్మెంట్,నందు ఉత్తర్వులు జారీచేసియున్నారు.ఈ విషయంపై గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడుకి,మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణకి,గుంతకల్లు నియోజ కవర్గ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాంకి,ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంఎ డయుడి కి,కమీషనర్ డ డైరెక్టర్ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి మరి యు రీజినల్ డైరెక్టర్ డఅప్పిలేట్ క మీషనర్,అనంతపురం వారికి,గుత్తి మున్సిపల్ ఆఫీసు యందు గుత్తి క మీషనర్ బి.జబ్బార్ మియా,డి.ఈ.ఈ హేమచంద్ర,మేనేజర్ రాంబాబు, ఏ.ఈ గోవిందప్ప,ఆర్.ఓ దాసరది గారు,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూ బ్ భాషా,మున్సిపల్ అధికారులు, మున్సిపల్ ఔట్ డోర్ మరియు ఇన్ డోర్ సిబ్బంది పాల్గొని ధన్యవాదాలు తెలియజేశారు.

### నిడదవోలు- విశాఖ( దువ్వాడ) రైల్వే ప్రాజెక్టు మంజూరు సరే

### కడప- రాయచోటి -మదనపల్లి- బెంగళూరు

# రైల్వే లైన్ మాటేమిటి?

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె సూర్య వాస్తవం:** నిడదవోలు- విశాఖపట్నం (దువ్వాడ) మధ్య 198 కిలోమీటర్లు పొడవుతో 9889 కోట్ల రూపాయల ఖర్చుతో మూడవ, నాలుగవ రైల్వే లైన్లు వేయాలని, 2030-31 కల్లా పూర్తి చేయాలని ఇటీవల కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. కానీ అదే సమయంలో కడప- పెండ్లి మర్రి, రాయచోటి, మదనపల్లి,బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం మాటేమిటిని తులసిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 2008- 2009 రైల్వే బడ్జెట్ లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 50%,రాష్ట్రప్రభుత్వం 50% నిధులు భరించే షరతుతో 255.40 కిలోమీటర్ల పొడవుతో 3038 కోట్ల రూపాయల అంచనా తో కడప-పెండ్లిమర్రి- రాయచోటి- మదనపల్లి -బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే ప్రాజెక్టును మంజూరు చేసింది 2010 సెప్టెంబర్ లో ఆనాటి రైల్వే మంత్రి మునియప్ప గారు శంకుస్థాపన కూడా చేశారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21.80 కిలోమీటర్ల పొడవు మేరకు 351 కోట్ల రూపాయల ఖర్చుతో రైల్వే లైన్ నిర్మించడమైంది. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 132. 39 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్నా పనులు పునః ప్రారంభం కాలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి పార్టీలే అధికారంలో ఉన్నాయి. నిజంగా డబుల్ ఇంజన్ రాష్ట్రానికి మేలు చేసేది అయితే రాష్ట్ర ప్రభుత్వము తన వాటా నిధులు విడుదల చేసి గాని,లేదా కేంద్ర ప్రభుత్వమే నూరు శాతం నిధులు భరించి విధంగా గానీ ఏర్పాటు చేసి వెంటనే కడప -రాయచోటి -బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే పనులు పునః ప్రారంభించాలని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు

**కర్నూల్ -సూర్య వాస్తవం:** ఎఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కర్నూలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ జన్మదిన వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు యాదవ్ ,డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ , సోమిశెట్టి వెంకటేశ్వర్లు,అకేపోగు ప్రభాకర్, సత్రం రామకృష్ణుడు నాగేంద్ర ,నవీన్ పోతురాజు రవి కుమార్ , జేమ్స్ ,హనుమంతరావు చవదరి ,విజయ్ ,,కార్యకర్తలు








పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మీ నాయకత్వం అందరికీ ఆదర్శప్రాయము. మీ దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, సంకల్పబలం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయి.మీరు చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు శ్రేయస్సు చేకూర్చాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.మీకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, అపార విజయాలు కలగాలని,మీ సేవా ప్రస్థానం మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాము. అనంతరం..... కర్నూలులోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలోని యూనియన్ ఆఫీస్ లో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆర్టీసీ సిబ్బందితో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.తెలుగుదేశం పార్టీ నాయకులు కెలెక్టర్ కార్యాలయంలోని అన్నా క్యాంటీన్ లో భోజనం వడ్డించి, పేదలకు పేదలతో కలిసి భోజనం చేయడం జరిగింది.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



### 76 వసంతాల
### నవ, యువ శ్రామికుడు
### అమరావతి పునర్నిర్మాణ స్థాపకుడు
### బిబిఎమ్మెల్యే
### కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి సూర్య వాస్తవం:** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం పురస్కరించుకొని కదిరి శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 76 కొబ్బరి కాయలు కొట్టి జన్మదిన కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కొరకై నిరంతరం 26 ఏళ్ల యువకుడిలా శ్రమిస్తూ ఆలు పెరుగుని శ్రామికుడిలా యువకులతో పోటీపడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడుతున్నాడని ప్రశంసించారు, ఆయన ఆయురారోగ్యాలు తో జీవించాలని శ్రీమత్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు, అనంతరం కదిరి ప్రభుత్వ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం శుభసంద్రంగా ఏర్పాటు చేసిన 76 కేజీల కేక్ ను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు కేక్ తినిపించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కేఎస్ బహావుద్దీన్, స్వచ్ఛభారత్ కార్పొరేషన్ సభ్యురాలు పర్వీన్ భాను, తాజా మాజీ కౌన్సిలర్లు , రంగారెడ్డి, ఎస్బి సీనా, తజ్మల్, తెలుగుదేశం పార్టీ నాయకులు మోపిశెట్టి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ హనుమంతు, జనసేన పార్టీ నాయకులు గువ్వల శ్రీనివాసులు, రాజా మాజీ కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా ,మహిళా నాయకురాలు గంగ రత్న, పీట్ల రమణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయ కులు, జనసేన పార్టీ నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## గంగమ్మ గుడి నిర్మాణానికి
## రూ.20 వేలు విరాళం ఇచ్చిన కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డీ సాహెబ్



**మదనపల్లి-సూర్య వాస్తవం:** మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం పిట్టవాండ్లపల్లి సమీపంలో కొత్త చెరువు వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన బోయకొండ గంగమ్మ ఆలయ నిర్మాణానికి మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్.రెడ్డీ సాహెబ్ తన సొంత నిధులతో 20 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ ప్రదాతలు బి.నాగరాజు, గంగులమ్మ దంపతుల ఆహ్వానం మేరకు ఆదివారం మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ నిర్మాణంలో ఉన్న బోయకొండ గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తలపెట్టిన గంగమ్మ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.20 వేల రూపాయలు రెడ్డీ సాహెబ్ వారికి అందజేశారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డీ సాహెబ్ తోపాటు నిమ్మనపల్లె మండల మాజీ అధ్యక్షుడు, జిల్లా మైనారిటీ కార్యదర్శి ముబారక్ ఖాన్, నిమ్మనపల్లె బిసి సెల్ మాజీ అధ్యక్షుడు ఆర్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి, సుబ్బన్న, వెంకటప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల్గొన్నారు.

### తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబు
## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు: బీటెక్ రవి



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్న క్యాంటీన్ వద్ద నేడు పండుగ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసి చంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్న క్యాంటీన్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీటెక్ రవి స్వయంగా పాల్గొని, అక్కడికి వచ్చిన సామాన్యులకు, పేదలకు అన్నదానం వడ్డించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రారంభించిన అన్న క్యాంటీన్లు నేడు ఎందరికో ఆసరాగా నిలుస్తున్నాయని, ఆయన పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుజాతి ఖ్యాతి- అమరావతి రూపశిల్పి చంద్రబాబు
## ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



**పులివెందుల సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడు తూ తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ధీశాలి, అమరావతి రూపశిల్పి అయిన చంద్రబాబు నాయుడు కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, తెలుగుదేశం కుటుంబానికి ఒక గొప్ప భరోసా అని పేర్కొన్నారు. కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకుంటూ, కష్టం వచ్చిన వేళ కొండంత అండగా నిలిచే మహానాయకుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రజా దర్బార్ - ప్రతి సామాన్యుడికి కొండంత భరోసా
### పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి,నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది.వారు అందించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యల సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశాను.ప్రజల సమస్యలను శ్రద్ధగా విని,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తామని తెలుపుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని, నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ ఇంటి తలుపు తట్టవచ్చునని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లుపై
# బీజేపీ మాయాజాలం

- మహిళా బిల్లు పేరుతో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదకర రాజకీయ ఆట ఆడుతోంది
- మహిళలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే 2023 మహిళా బిల్లును వెంటనే అమలు చేయండి
- డీలిమిటేషన్ పేరుతో దక్షిణ భారత రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర జరుగుతోంది
- డీలిమిటేషన్ కుట్రను ప్రజలు గమనిస్తున్నారు
- మన రాష్ట్రంలో బి జే పి అంటే బాబు జగన్, పవన్, ఈ ముగ్గురు మోడి కి బయపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు
- డా. గార్లపాటి మద్దులేటి స్వామి, న్యాయవాది, నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు



**డోన్ -సూర్య వాస్తవం:** కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకం కాదని, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ హక్కులను దెబ్బతీసే డీలిమిటేషన్ కుట్రకే గట్టిగా వ్యతిరేకమని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, న్యాయవాది డా. గార్లపాటి మద్దులేటి స్వామి గారు అన్నారు. ఈ రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మహిళా బిల్లు పేరుతో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదకర రాజకీయ ఆట ఆడుతోందని, మండిపడ్డారు. 2023లో ఆమోదం పొందిన చట్టాన్ని అమలు చేయకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేసి, ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గరపడుతుండగా అదే అంశాన్ని మళ్లీ ముందుకు తెచ్చి రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించడం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని,"మహిళలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే---మహిళా బిల్లును వెంటనే అమలు చేయండి" అని కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశాన్ని కలిపి, దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర జరుగుతోందని తీవ్రంగా ఆరోపించారు. ఇది కేవలం ఎన్నికల లాభాల కోసం రూపొందించిన రాజకీయ ప్రణాళిక మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలపై నిందలు మోపడం ద్వారా బీజేపీ తన వైఫల్యాలను దాచుకోవాలని చూస్తోందని విమర్శించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ కారణమని చెప్పడం పూర్తిగా అసత్య ప్రచారం అని స్పష్టం చేశారు."ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి, కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెట్టండి---కాంగ్రెస్ మిత్రపక్షాలు పూర్తి మద్దతు ఇస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. మహిళల ప్రాతినిధ్యం పెంచడంలో బీజేపీ విఫలమైందని, మన రాష్ట్రములో బి జే పి అంటే బాబు జగన్, పవన్,అని ఈ ముగ్గురు మోడి గారికి బయపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని,మాటల్లో మాత్రమే మహిళా సాధికారతను ప్రస్తావిస్తూ, కార్యరూపంలో మాత్రం విఫలమవుతోందని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశంలో మహిళల అభివృద్ధికి నిరంతరం కట్టుబడి పనిచేసిన పార్టీగా నిలిచిందని, మహిళలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అవకాశాలు కల్పించిన చరిత్ర కాంగ్రెస్‌కే ఉందని గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే డీలిమిటేషన్ ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొట్టాలని, మహిళా బిల్లుపై బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు."మహిళల హక్కులు రాజకీయాల బలిపశువులు కాకూడదు" అని డా. గార్లపాటి మద్దులేటి స్వామి గారు అన్నారు. ఈ కార్యక్రమం లో నంద్యాల డిసిసి ఉపాధ్యక్షులు యు జనార్దన్, డిసిసి సహాయ కార్యదర్శి మధు సూదన్ రెడ్డి, డోన్ మండల అధ్యక్షులు పఠాన్ హుస్సేన్, డోన్ పట్టణ అధ్యక్షులు శేఖర్, ప్యాపిలి మండల అధ్యక్షులు ఎస్ మహేంద్ర నాయుడు, సీనియర్ నాయకులు గిడ్డయ్య, పీరా, నాయుడు, మధు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నిఘా నీడలో
# అనంతపురం రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాండ్

- మూడవ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు జాగిలంతో అకస్మిక తనిఖీలు
- గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే రైళ్లు, బస్సులు మరియు పార్సిల్ సర్వీసులపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్ ఐ నరసింహ ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ డిటెక్షన్ జాగిలం "టైగర్" సహకారంతో తనిఖీలు మరింత సమర్థవంతంగా కొనసాగించారు. స్థానిక రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ మరియు పార్సిల్ కార్యాలయాల్లో సర్ప్రైజ్ చెకింగ్‌లు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండి అనంతపురం మీదుగా వెళ్తున్న రైళ్లలో ప్రయాణీకులకు ఇబ్బంది కల్గకుండా చెక్ చేశారు. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద లగేజీ బ్యాగులు, తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించారు. ప్రజలు కూడా గంజాయి, తదితర మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని... ఎవరైనా మాదక ద్రవ్యాల సంబంధిత సమాచారం గమనించిన పక్షంలో వెంటనే లీఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఆశాజ్యోతి అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపన అనితరసాధ్యమని కొనియాడారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి గణనీయమైన వాటా రావడానికి చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకమే కారణమని పేర్కొన్నారు. విచ్ఛిన్నకర శక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, వాటన్నింటినీ అధిగమించి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు మరియు అన్నదానాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## పులివెందులలో సబ్ కోర్టు ఏర్పాటుపై లాయర్ల వినతి

### సానుకూలంగా స్పందించిన - బీటెక్ రవిలి



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ లీగల్ సెల్ నాయకులు గజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పులివెందుల ప్రాంత ప్రజల న్యాయపరమైన అవసరాల కోసం సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని వారు కోరారు. లాయర్ అసోసియేషన్ వారి వినతికి సానుకూలంగా స్పందించడం జరిగింది, సబ్ కోర్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## సింగనమల లో ఘనంగా

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు



**శింగనమల: సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు శింగనమల మండల కేంద్రంలో శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు మరియు తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో రామస్వామి దేవాలయం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా మొదటగా రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ చంద్రబాబునాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ మాజీ జడ్పిటిసి శాలిని మాజీ మండల్ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ చితంబరిదొర సీనియర్ తెలుగుదేశం నాయకులు పెద్దిరెడ్డి ఓబిరెడ్డి రహంతుల్లా కల్లుమడి ఆయకట్టు చైర్మన్ రాజు వైస్ ఎంపీపీ వెంకటేష్ ఉల్లికల్లు రంగారెడ్డి మాసుల చంద్రమోహన్ బ్యాళ్ల నాగేంద్ర పెరవలి రాజు డీలర్లు చిన్న లింగన్న మట్లగుంది రమేష్ చెన్నయ్య పుల్లయ్య నాగలింగ మాజీ ఎంపీసీ లు బయన్న వెంకట్రాముడు కుళ్లాయప్ప ఓబుళపతి ఓబులేసు మాజీ సర్పంచులు శోధన పల్లి రామాంజనేయులు విశ్వనాథ్ రెడ్డి చిన్న పెద్దన్న డాల్ వీరనారాయణ మసుల ప్రకాష్ మండిపోగల ఎర్రి స్వామి మట్లగుంది నాగేంద్ర మిట్ట పవన్ రంగనాయకులు నిరంజన్ కాటమయ్య మదిరేపల్లి రమణ మోహన్ ప్రసాద్ శివ వినోద్ జింకల వెంకటరమణ అట్టే ధనుంజయ కురకు రాముడు శ్రీనివాసులు మల్లికార్జున నారాయణస్వామి ఖాదర్ వలీ నాగార్జున సుధీర్ పెరవలి వలి సింగన మల భాష గుర్రప్ప నాయనవారి పల్లి పుల్లయ్య రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లక్కిరెడ్డిపల్లి లో ఘనంగా


### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు.



**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లెలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు,అభిమానులకుప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత, ఆంధ్రుల అభిమాన నాయకుడు, అపర చాణిక్యుడు, సాంకేతిక విప్లవాన్ని సామాన్యుడికి చేరువచేసిన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అభివృద్ధి, సంక్షేమం,టెక్నాలజీని మేలవించి ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైనబాటలు వేశారన్నారు.76 ఏళ్ల వయసులోనూ అలుపెరిగనీ శ్రామికునిగా,క్రమశిక్షణకు మారుపేరుగా ఆయన ప్రస్థానం అద్వితీయం. తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన చంద్రబాబు ధార్మికత నేటి సమాజానికి దిక్సూచి. ప్రపంచ స్థాయి సంస్థలను ఆంధ్ర రాష్ట్రానికి రప్పించి అభివృద్ధి జరిగితేనే సంక్షేమ సాధ్యమని అభివృద్ధిని తన జీవితాశయంగా మార్చుకున్న రాజనీతి కోవిందుడు చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శశికరపు జయరాములు, గంగమ్మ గుడి చైర్మన్ సోది వెంకటేశ్వర యాదవ్, మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవానంద్ రెడ్డి, కావాలి ఆంజనేయులు,మండ్ల రామాంజనేయులు, డీలర్ అన్వర్, మల్లీ, సయ్యద్ మసూద్, డీలర్ అమీర్, సర్పంచ్ కేశవులు, మాజీ ఎంపిటీసీ గంగయ్య, చిన్నబ్బి,రాజా, పెద్ద రెడ్డియ్య యాదవ్, ఆర్కే హేమంత్, పృధ్వి, రెడ్డన్న, రవి, గంట వెంకట కృష్ణయ్య, ఒట్టి కాల వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల చేసిన ఆలయ కమిటీ సభ్యులు

**ఉరవకొండ : సూర్య వాస్తవం**



ఉరవకొండ మండలం పెన్నహోబిలంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 28న ప్రారంభం కానున్నాయి. ఈవో రమేశ్ బాబు, ఛైర్మన్ నాగరాజు పోస్టర్లను విడుదల చేశారు. 28న ఉత్సవమూర్తుల ఊరేగింపు, 29న ప్రాకారోత్సవం, 30న సింహ, చంద్రప్రభ వాహన సేవలు ఉంటాయి. మే 4న గరుడ వాహనం, కల్యాణోత్సవం, 6న రథోత్సవం, ధూళోత్సవం నిర్వహించబడతాయి. ముఖ్యంగా మే 4న జరిగే కల్యాణోత్సవం, మే 6న జరిగే రథోత్సవం చూడటానికి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోని నృసింహస్వామి ఆశీస్సులు పొందాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.వేల సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేస్తోంది.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ

# రిలే నిరాహారదీక్షలు: ఫ్యాప్టో




**కదిరి సూర్య వాస్తవం:** ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్ నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరి ప్రసాద్ రెడ్డి సెక్రటరీ జనరల్ కట్టుబడి గౌస్ లాజాం పిలుపునిచ్చారు, సోమవారం కదిరి లోని స్థానిక ఆర్ అండ్ బి భవనం నందు లో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశం లో నిర్వహించి రిలే నిరాహార దీక్షల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు సంవత్సరాలు కావస్తున్న సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయకపోవడం అన్యాయమన్నారు. 11వ పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు కావస్తున్న 12 వ పిఆర్సి కమిషన్ కూడా నియమించక పోవడం ఏమిటి అని ప్రశ్నించారు. పిఆర్సి ఆలస్యం వలన ప్రతి ఉద్యోగికి నెల నెల వేలల్లో నష్టం వాటిల్లుతుందని వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30% మద్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ద్రవ్యోల్బణం కారణంగా ధరలు మూడింతలు పెరిగాయని, కానీ కాలానుగుణంగా రావాల్సిన డి ఏ లు కాలయాపన చేస్తూ నాలుగు డిఏలను పెండింగ్లో పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్లో ఉన్న డి ఎ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక బకాయిలు 30 వేల కోట్లు పేరుకుపోయా యని వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి విడతల వారీగా ఉద్యోగి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మెమో 57 అమలు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ కి ఎందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలి. 72, 71, 74 జీవోలు అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు హ్రాఖీ సమస్య పరిష్కరించి అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయిలో బోధనేతర పనులను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని తెలిపారు. మెడికల్ బిల్లులు, ఫీజు రియింబర్స్మెంట్ విషయంలో ఎదురవు తున్న ఇబ్బందులను పరిష్కరించా లని, ప్రతి ఉన్నత పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని ,కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకులాలు, ఎయిడెడ్ యాజమాన్యాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యల పట్ల తక్షణ స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో చలో సెక్రటేరియట్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో చైర్మన్ షమీముల్లా, ఎస్ టి యు రామానుజులు యాదవ్, జవహర్, రామ్మోహన్, జాఫర్ హుస్సేన్ యుటిఎఫ్ తాహెర్ వలి, రమణ నాయక్ ,ఖాదర్ భాషా, హనీఫ్ ఖాన్, ఏ పి టి ఎఫ్ ఆదిభయన్న, రాజశేఖర్, రమణారెడ్డి, రామ్మోహన్, పిటిఎఫ్ షర్ఫుద్దీన్, రామకృష్ణ ,మౌలాలి, రూటా అతావుల్లా, ఇర్ఫాన్, రామాంజనేయులు, ఖలీల్ రెహమాన్, రవి నాయక్ ,శంకర్ నాయక్,ఆంజనేయులు, రమేష్ కుమార్, జగదీష్, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.ల

# శబాష్ రూరల్ పోలీస్...!

- మైనర్ బాలుడి హత్య కేసు 48 గంటలలో ఛేదింపు...
- నిందితుడు అరెస్ట్
- కేసు ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సీఐ శేఖర్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని పాములాయి గ్రామ సమీపంలో రెండ్రోజుల కిందట జరిగిన బాలుడి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చాకలి రామ మోహన్ (27)ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతపురం రూరల్ సి.ఐ ఎన్ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో పాములాయి సమీపంలోని సిమెంట్ పెల్లల ఫ్యాక్టరీ వద్ద స్థానిక రజక కాలనీకి చెందిన కళ్యాణ్ సాత్విక్ అనే బాలుడు హత్యకు గురయ్యాడు. ముద్దాయి రామ మోహన్ తన భార్యతో బాలుడు సన్నిహితంగా ఉన్నాడనే అనుమానంతో అతనిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో... పథకం ప్రకారం బాలుడిని జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి, అక్కడ లభ్యమైన సిమెంట్ పెల్లలతో తలపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఘటనపై బాలుడి తండ్రి చాకలి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తాజాగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురం రూరల్ సి.ఐ ఎన్. శేఖర్ నేతృత్వంలోని పోలీసులు రాప్తాడు మండలం, కదిరి--అనంతపురం రోడ్‌లోని ఆర్ డి టి స్టేడియం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంత రం అతడిని న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సి.ఐ ఎన్. శేఖర్, ఎస్.ఐ కె. రాంబాబు, డబ్ల్యూ ఎస్ ఐ కే.చైతన్య స్వరూపిణి, పీసీలు తిమ్మప్ప, జయరాం నాయక్, కె. రాజు లను అనంతపురం రూరల్ డి.ఎస్.పి టి. శ్రీనివాసులు అభినందించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం గ్రీవెన్స్‌లో

# 129 వినతులు స్వీకరణ

- పిటీషన్ల పరిష్కారంలో జాప్యం లేకుండా నిర్ధేశిత సమయంలో పరిష్కరించండి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ సోమవారం నాడు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీ జీ ఆర్ఎస్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే నిరాధార ఆరోపణలు

- కూటమి ప్రభుత్వ అధికారం అక్రమ సంపాదనకే పరిమితమైందంటున్న ప్రజలు
- కూటమి ప్రభుత్వ విధానాలపై వైకాపా నాయకుల మండిపాటు



**పులివెందుల సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అక్రమ సంపాదనకే పరిమితమైనదని ప్రజలు చర్చించుకుంటున్నారని, డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలపై వైకాపా నాయకులు మండిపడ్డారు. సోమవారం స్థానిక జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో వైకాపా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా బీటెక్ రవి రాజకీయాలు మాట్లాడటం నీచ సంస్కృతి కి నిదర్శనమని, పులివెందుల ప్రాంతానికి చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఏమి వెలగబెట్టారు అని ప్రజలు చీత్కరించుకుం టున్నారని, కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి జూదాలు, అక్రమ మైనింగ్, ఇసుక మాఫియాలతో ఏకమై అక్రమ సంపాదనలో మునిగి తేలుతున్నారంటూ పులివెందుల ప్రజలు చాలా బాగా అర్థం చేసుకున్నారని, కుట్రలకు కుతంత్రాలకు మారుపేరు చంద్రబాబు అని ఆ కుట్రల్లో భాగంగానే షర్మిలను పావుగా వాడుకుంటూ ఎప్పుడు టిడిపి కి మైలేజ్ తగ్గుతుందో అప్పుడు షర్మిలమ్మ తో జగనపై ఆరోపణలు చేయించడం పరిపాటి గా మారిందని, అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి జిల్లా ప్రజలకు బాగా తెలుసు కాబట్టే చంద్రబాబు, ఆదినారాయణ రెడ్డి, షర్మిలమ్మ , సునీత , పచ్చ మీడియా విషపు రాతలు,ఇలా అందరూ ఒక్కటై అవినాష్ రెడ్డి గారి పై లేనిపోని ఆరోపణలు,విమర్శలు, అక్రమ కేసులు , బురద చల్లే ఎన్నో కార్యక్రమాలు చేసిన జిల్లా ప్రజలు అవినాష్ రెడ్డికే మూడవ సారి ఎంపీగా పట్టం కట్టడం జరిగిందని, రాయలసీమ ప్రాంతం లో మరీ ముఖ్యంగా మన జిల్లా పరిధిలో జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన గ్రీన్ హౌస్ ఎనర్జీ, హైడ్రో ఎనర్జీ ప్రాజెక్ట్ లను నిస్సిగ్గుగా చంద్రబాబు ఖాతాలో వేసుకుంటూ క్రెడిట్ చోరీ చేసుకోవడం హాస్యాస్పదమని, జగన్ మోహన్ రెడ్డి రాజధాని ప్రాంతంగా మావిగన్ ప్రాంతాన్ని ప్రతిపా దించిన ప్పుడు నుంచి టీడీపీ నాయకులు వెన్నులో వణుకు పుట్టిందని అందుకే డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలమ్మ తో, మంత్రు లతో, పచ్చ మీడియా తో ఆరోపణలు చేయించడం మొదలు పెట్టారని, రెండు ఏళ్ళు దాటిన పులివెందులకు ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వకుండా, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం తో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకొని చిత్తశుద్ధితో పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా మాజీ చైర్మెన్ రసూల్,మాజీ వైస్ చైర్మెన్ హఫీజ్,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ లు కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు కనక, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ హీరోల సినిమాల వేగం - అభిమానుల నిరీక్షణ!



ప్రస్తుతం టాలీవుడ్ అగ్ర హీరోలు ప్రాంతీయ సరిహద్దులు దాటి పాన్ ఇండియా స్థాయిలో తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ గ్లోబల్ ఇమేజ్ వారి సినిమాల వేగాన్ని మాత్రం గణనీయంగా తగ్గించిందన్నది అంతే వాస్తవం. ఒకప్పుడు ఏడాదికి రెండు, మూడు సినిమాలు చేసిన స్టార్ హీరోలు ఇప్పుడు ఒక్క సినిమాను పూర్తి చేయడానికి ఏళ్ల తరబడి సమయం తీసుకుంటున్నారు. ఈ పరిణామం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతున్నా? అభిమాన నటుడిని వెండితెరపై తరచుగా చూడాలనుకునే అభిమానులకు మాత్రం నిరీక్షణగా మారుతోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ విషయానికి వస్తే? -ఆర్ఆర్ఆర్- తర్వాత చరణ్ వేగం పెంచుతాడని అంతా భావించారు. ఏడాదికి రెండు సినిమాలు చేస్తానని స్వయంగా ప్రకటించినా -గేమ్ ఛేంజర్- షూటింగ్ సహా రిలీజ్ ఆలస్యమవ్వడం...అటుపై ప్లాప్ అవ్వడం చరణ్ ప్లానింగ్ నే మార్చేసింది. ఫలితంగా చరణ్ అభిమానులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయారు. -గేమ్ ఛేంజర్- రిలీజ్ అయి ఏడాదిన్నర అవుతుంది. కానీ ఈ సినిమా సంవత్స రాల పాటు సెట్స్ లో ఉంది. త్వరలోనే -పెద్ది- రిలీజ్ అవుతుంది. బుచ్చిబాబు కొత్త దర్శకుడు కావడంతో? వేగంగా పూర్తి చేసి -పెద్ది-ని రిలీజ్ చేయగల్గుతున్నాడు. అదే మరో సీనియర్ డైరెక్టర్ అయితే ఈ సినిమా రిలీజ్ కూడా రెండేళ్లకు పైగా సమయం పట్టేదే. అలాగే సూపర్ స్టార్ మహేష్ పరిస్థితి మరింత భిన్నంగా ఉంది. రాజమౌళి దర్శకత్వంలో రిలీజ్ అయ్యే అడ్వెంచరస్ థ్రిల్లర్ కోసం మహేష్ తన రూపాన్ని పూర్తిగా మార్చుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రి-ప్రొడక్షన్ పనులకే సుదీర్ఘ సమయం పట్టడంతో? మహేష్ దాదాపు మూడేళ్లుగా వెండితెరకు దూరమవుతున్నట్లే. ఇంత లాంగ్ గ్యాప్ మహేష్ ఇంత వరకూ ఏ సినిమాకు తీసుకోలేదు. మహేష్ మూడేళ్లు తెరపై కనిపించడా? అనే వార్త అభిమానుల్లో ఓ నిరాశను నింపుతుంది. కానీ రాజమౌళి ఇచ్చే అవుట్‌పుట్ అంతర్జాతీయ స్థాయిలో ఉంటుందనే నమ్మకంతో వారంతా ఎంతో ఆసక్తిగానూ ఎదురు చూస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఇదే బాటలో కనిపిస్తున్నారు. -పుష్ప: ది రూల్- సాధించిన సంచలన విజయం తర్వాత అట్లీతో ప్రాజెక్ట్ పట్టాలెక్కించడానికి పెద్దగా సమయం తీసుకోలేదు. కానీ సెట్స్ కు వెళ్లిన తర్వాత మాత్రం చాలా జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం ఈ సినిమా సెట్స్ లో ఉంది. కానీ ఎప్పుడు రిలీజ్ అవుతుంది అన్నది క్లారిటీ లేదు. 2027 లో రిలీజ్ ఉండొచ్చు అన్నది ఓ అంచనా మాత్రమే. దీనిపై మేకర్స్ స్పందిస్తే గానీ క్లారిటీ రాదు. అయినా -రాకా- కూడా రెండున్నరేళ్ల తర్వాత రిలీజ్ అయ్యే చిత్రమే అవుతుందంటున్నారు. ఇలాంటి రిలీజ్ ల విషయంలో ప్రభాస్ మాత్రమే మిగతా హీరోల కంటే మెరుగైన స్థితిలో ఉన్నారని చెప్పొచ్చు. -బాహుబలి- తర్వాత ఆయన ఒక్కో సినిమాకు సమయం తీసుకున్నా? ఆ తర్వాత ఒకేసారి అరడజను ప్రాజెక్టులను లైన్ పెట్టి బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లు ఉండేలా భారీ గ్యాప్ లేకుండా చూసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ -ఫౌజీ-, -స్పిరిట్-, -కల్కి 2- చిత్రాలు సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. మొత్తంగా పాన్ ఇండియా మార్కెట్ తో సినిమాల స్కేల్ , నాణ్యత పెరిగాయి. కానీ కంటెంట్ డెలివరీలో వేగం తగ్గింది. భారీ సెట్లు, విజువల్ ఎఫెక్ట్స్ , అంతర్జాతీయ ప్రమాణాల కోసం జాప్యం అనివార్యమని పరిశ్రమ సైతం భావిస్తుంది.

# అనసూయపై అసభ్యకర పోస్టులు.. యువకుడి అరెస్ట్!



ఈమధ్య కాలంలో సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత సెలబ్రిటీలను టార్గెట్ గా చేసుకొని కొంతమంది ఆకతాయిలు వారిపై అసభ్యకర, అభ్యంతరకర కామెంట్లు చేస్తూ వారిని మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. ఇప్పటికే ప్రముఖ సీనియర్ నటి రేణు దేశాయ్ పై కొంతమంది ఆకతాయిలు అసభ్యకరంగా పోస్టు పెట్టడమే కాకుండా వారి పిల్లల్ని కూడా వ్యక్తిగతంగా టార్గెట్ చేసి వినరాని మాటలతో ఆమెను ఇబ్బంది పెట్టారు. దీంతో ఆమె ఏకంగా సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి.. ఇప్పటికే నలుగురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరొకవైపు ప్రముఖ యాంకర్ అనసూయ పై కూడా అసభ్యకర కామెంట్లు చేస్తూ ఆమెను ఇబ్బందులకు గురి చేశారు.అనసూయపై అసభ్యకర కామెంట్లు.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలు షేర్ చేయడమే కాకుండా సమాజంలో జరిగే పలు అంశాలపై స్పందిస్తూ వార్తల్లో నిలుస్తోంది అనసూయ. అలాంటి ఈమెపై గత కొంతకాలంగా వ్యక్తిగతంగా సోషల్ మీడియా లో విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ విమర్శలు ఇప్పుడు కాస్త హద్దుమీరాయి. ఈమెపై అభ్యంతరకర కామెంట్లు చేస్తూ రెచ్చిపోతున్నారు. దీంతో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది అనసూయ. యువకుడు అరెస్టు.. రంగంలోకి దిగిన పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా అనసూయ భరద్వాజ్ పై అసభ్యకరమైన పోస్టు పెడుతున్న యువకుడిని అరెస్టు చేశారు. నల్గొండ జిల్లా అల్వాల గ్రామానికి చెందిన దోరేపల్లి చంటి అనే 30 సంవత్సరాల యువకుడిని టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా కనిపెట్టి అరెస్టు చేశారు. ఇతను ఇన్స్టాగ్రామ్ వేదికగా అనసూయ పై నిత్యం వ్యక్తిగత దూషణలకు పాల్పడడమే కాకుండా అత్యంత అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్ ను పోస్ట్ చేస్తున్నాడని పోలీసులు నిర్ధారించారు. 2025 డిసెంబర్ నుండే నిందితుడు అనసూయను సోషల్ మీడియా వేదికగా టార్గెట్ చేసుకొని వేధిస్తున్నట్లు అనసూయ తరఫు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక దీంతో పోలీసులు ఇతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



## ఎట్టకేలకు ముంబై మళ్లీ గెలిచింది...

# గుజరాత్ పై గ్రాండ్ విక్టరీ

- వరుసగా 4 ఓటముల తర్వాత గెలిచిన ముంబై ఇండియన్స్
- విధ్వంసక సెంచరీతో చెలరేగిన తిలక్ వర్మ
- ఛేధనలో చేతులెత్తేసిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు
- నాలుగు వికెట్లతో గుజరాత్ పతనాన్ని శాసించిన అశ్వని కుమార్
- గుజరాత్‌పై 99 పరుగుల భారీ తేడాతో ముంబై ఘన విజయం
- ఎట్టకేలకు ఈ సీజన్ లో తొలి వికెట్ తీసిన బుమ్రా







ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు భారీ విజయంతో ఊపిరి పీల్చుకుంది. వరుసగా నాలుగు ఓటముల తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ సేన, ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. సోమవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 99 పరుగుల భారీ తేడాతో గ్రాండ్ విక్టరీ నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో యువ సంచలనం తిలక్ వర్మ (101లి) అద్భుత సెంచరీతో కదం తొక్కగా, 4 వికెట్ల హీరో అశ్వని కుమార్, ఇతర బౌలర్లు సమష్టిగా రాణించి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. కాగా, నేటి మ్యాచ్ లో స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా.. సాయి సుదర్శన్ ను డకౌట్ చేశాడు. ఈ సీజన్ లో బుమ్రాకు ఇదే తొలి వికెట్. ఈ మ్యాచ్ కు ముందు ఐదు మ్యాచ్ లు ఆడినా, బుమ్రా ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

200 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ కనీస పోరాటం కూడా చేయకుండానే చేతులెత్తేసింది. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ (0) ఔటవ్వడంతో ఆ జట్టు పతనం మొదలైంది. జోస్ బట్లర్ (5), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (14) కూడా విఫలమయ్యారు. వాషింగ్టన్ సుందర్ (26) కాసేపు పోరాడినా, మిగతా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ముంబై బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో గుజరాత్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. ముఖ్యంగా యువ బౌలర్ అశ్వని కుమార్ 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 4 వికెట్లతో గుజరాత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడుగా మిచెల్ సాంట్నర్, గజన్ఫర్ చెరో రెండు వికెట్లు తీయగా, బుమ్రా, హార్దిక్ పాండ్యా తలా ఒక వికెట్ పడగొట్టారు. దీంతో గుజరాత్ టైటాన్స్ 15.5 ఓవర్లలో కేవలం 100 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో ముంబై శిబిరంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ గెలుపు రాబోయే మ్యాచ్‌లకు వారికి ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు.

అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్లు క్వింటన్ డి కాక్ (13), డానిష్ మలేవార్ (2) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు.

ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్ యాదవ్ (15) కూడా నిరాశపరచడంతో 44 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ముంబై కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, నమన్ ధీర్ (45)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 52 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ధీర్ ఔటయ్యాక, తిలక్ వర్మ తన అసలు విశ్వరూపం ప్రదర్శించాడు. గుజరాత్ బౌలర్లపై సునామీలా విరుచుకుపడ్డాడు. కేవలం 45 బంతుల్లో 8 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (15) నెమ్మదిగా ఆడినా, తిలక్ విధ్వంసంతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. గుజరాత్ బౌలర్లలో రబాడా 3 వికెట్లు పడగొట్టాడు.

# బోస్టన్ మారథాన్ విజేతలు కోకిర్, లోకెడి



బోస్టన్: చికాగో, వాలెన్సియా మారథాన్‌ల విజేత జాన్ కోకిర్ బోస్టన్ మారథాన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. బోస్టన్ మారథాన్‌లో భాగంగా కెనా రన్నర్ కోకిర్ ఆరంభంలోనే కిందపడినా.. కిప్రుటో, ఆల్ఫోన్స్ ఫెలిక్స్, సైబ్రియన్ కొటుట్‌లతో తీవ్ర పోటీని ఎదుర్కొంది. న్యూయార్క్ సిటీ మారథాన్, యుఎస్ వరల్డ్ మారథాన్‌లను పూర్తి చేసుకున్న కెన్యాకు చెందిన కిప్రుటో బోస్టన్ మారథాన్‌ను 2గంటల 2నిమిషాల 16సెకన్ల ఉత్తమ టైమింగ్‌తో ముగించి ప్రథమస్థానంలో నిలిచింది. మహిళల ఛాంపియన్ షారోన్ లెకెడి 2గంటల 17నిమిషాల 22సెకన్లలో గమ్యానికి చేరి ఆ తర్వాత స్థానంలో నిలిచింది. ఆ తర్వాత 19సెకన్లు వెనుకబడి గమ్యాన్ని ముగించిన సింబు రన్నరప్‌గా నిలిచింది. విజయం సాధించిన అనంతరం లోకెడి మాట్లాడుతూ.. తన తోటి కెన్యా క్రీడాకారిణి ఐరిన్ చెప్తారు, ఒసాకాల నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొన్నట్లు వెల్లడించింది.

# స్టుట్‌గార్ట్ ఓపెన్ విజేత రైబకినా

- ఫైనల్లో ముఛోవాపై గెలుపు




దుబాయ్: కజకిస్తాన్‌కు చెందిన టాప్‌సీడ్ ఎలైనా రైబకినా ఈ ఏడాది రెండో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను చేజిక్కించుకున్న రైబకినా.. స్టుట్‌గార్ట్ ఓపెన్ టైటిల్‌ను సాధించింది. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్లో రైబకినా 7-5, 6-1తో కరోలినా ముఛోవాను ఓడించింది. ఈ టోర్నీలో టాప్‌సీడ్‌గా బరిలోకి దిగిన 26ఏళ్ల రైబకినా.. తొలిసెట్‌ను గెలుచుకొనేందుకు ప్రత్యర్థి నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొని చేజిక్కించుకొన్నా.. రెండో సెట్‌లో ప్రత్యర్థి సర్వీస్‌లను బ్రేక్ చేస్తూ ఏకంగా 5-0 ఆధిక్యతలో నిలిచింది. ఈ క్రమంలో 6-1తో ఆ సెట్‌ను చేజిక్కించుకొని టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ సుమారు గంటా 18నిమిషాలసేపు సాగింది. రైబకినా కెరీర్‌లో ఇది 13వ టైటిల్. గత నెలలో జరిగిన ఇండియన్ వెల్స్‌లో రన్నరప్‌గా నిలిచిన రైబకినా.. రెండేళ్ల క్రితం గెలుచుకున్న ఈ టైటిల్‌ను మరోసారి కైవసం చేసుకుంది. ఈ టైటిల్‌ను కైవసం చేసుకునే క్రమంలో రైబకినా ప్రత్యర్థికి ఒక్క సెట్‌ను మాత్రమే కోల్పోయింది. సెమీస్‌లో 6వ ర్యాంకర్ మిర్రా ఆండ్రీవా(రష్యా), క్వార్టర్‌ఫైనల్లో కోకా గాఫ్(అమెరికా)ను చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది.

# మహిళలు, చిన్నారుల భద్రత కు ప్రాధాన్యం...!

## బైకు ర్యాలీ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ



**మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో జిల్లాలో ఢోకాలేదు...**

**జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుంది**

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** గుంతకల్లు పట్టణంలోని నామా కళ్యాణ మండపంలో సోమవారం నాడు మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై, సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. సదస్సులో భాగంగా ఎస్పీ మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్ మరియు స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రేమ వివాహాల పేరుతో జరిగే మోసాలు, బాల్య వివాహాల దుష్ప్రభావాలు, మరియు పోక్సో చట్టం (పోక్సో యాక్ట్ ) గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎలా జరుగుతున్నాయో అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, మరియు యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా స్థాయిలో మహిళలపై నేరాల పరిస్థితిపై గణాంకాలను వెల్లడిస్తూ, 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో "క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్" కేసులు సుమారు 10 శాతం తగ్గినట్లు తెలిపారు. ఇది పోలీసుల కృషితో పాటు ప్రజలలో పెరిగిన అవగాహన ఫలితమని ఆయన పేర్కొన్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగు లు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు చేరవేయాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మరియు భారీ సంఖ్యలో పోలీసులు, స్థానికులు, మహిళలు, తదితరులు బైకు ర్యాలీ నిర్వహించారు. నామా కళ్యాణ మండపం నుండీ ప్రధాన రహదారుల గుండా డీఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, డీఎస్పీలు ఎ.శ్రీనివాస్ , మహబూబ్ బాషా, పలువురు సి.ఐ లు, ఎస్సైలు మరియు స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతపురం ఐసీడీఎస్ పీడీగా శశికళ



**అనంతపురం, సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా శశికళ నియమితులయ్యారు. అన్నమయ్య జిల్లా రాయచోటి సీడీపీఓగా పని చేస్తున్న శశికళకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పీడీగా నియమించారు. ఈ మేరకు ఐసీడీఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్చార్జ్ పీడీగా పని చేసిన ఎం.శ్రీదేవి వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు సీడీపీఓగా కొనసాగుతారు. శ్రీదేవి నుంచి శశికళ చార్జ్ తీసుకున్నారు. ముందుగా ఉదయం ఐసీడీఎస్ జిల్లా కార్యాలయానికి చేరుకున్న శశికళను కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాబానూరోద్దీన్, డీఈఓ గీత, మహిళా పోలీసులు హేమ, లక్ష్మీదేవి, సైరాబాను, సిబ్బంది హరి, మసూద్ బాషా ఘన స్వాగతం పలికారు. ఆ తరువాత చాంబర్ లోకి పిలుచుకెళ్లారు. అక్కడ అప్పటికే వేచి ఉన్న పాత పీడీ శ్రీదేవి నుంచి చార్జ్ తీసుకున్నారు. ముఖ్యమైన ఫైల్ పై కొత్త పీడీతో సంతకం చేయించారు.

**కొత్త పీడీకి శుభాకాంక్షల వెల్లువ**

అనంతపురం ఐసీడీఎస్ పీడీగా బాధ్యతలు చేపట్టిన శశికళకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పీడీ కార్యాలయ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్(ఈఓ), బాలసదనం సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా, అకౌంటెంట్ ఫాతీమ, సిబ్బంది ముందుగా పూలమొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత సీడీపీఓలు సాజిదా, ఎల్లమ్మ, లలితమ్మ, భారతి, నాగమణి కొత్తగా వచ్చిన పీడీ శశికళను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత డీసీపీఓ మంజునాథ, డీవీసీ నుంచి సోషల్ కౌన్సెలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సెలర్ నర్మద, చైల్డ్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణమాచారి, సఖి మేనేజర్ శాంతామణి, సిబ్బంది కూడా పీడీని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

**సమర్థవంతంగా సేవలందించిన శ్రీదేవి**

బద్వేలు సీడీపీఓ శ్రీదేవికి అనంతపురం పీడీగా ప్రభుత్వం ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించగా ఆమె 50 రోజుల పాటు పని చేశారు. బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆమె శాఖ పురోగతిపై దృష్టి సారించారు. అన్ని అంశాల్లో వెనుకబడి ఉన్న జిల్లాను ముందు వరుసలో నిలబెట్టేందుకు ప్రయత్నించారు. సున్నిత మనస్తత్వం గల శ్రీదేవి.. అందరితోనూ స్నేహపూర్వకంగా మెలిగారు. సత్ఫలితాలు సాధించేలా శ్రమించారు. పని చేసిన కొద్ది రోజుల్లోనే తన మార్క్ చూపారు. కొత్తగా వచ్చిన పీడీ శశికళ మరో రెండు నెలల్లో రిటైర్డ్ కానున్నారు. ఆమె ఉమ్మడి జిల్లాలోని కదిరి, పెనుకొండ, తాడిపత్రి సహా వివిధ ప్రాంతాల్లో సీడీపీఓగా పని చేశారు.

# కుప్పంలో పవన్ కళ్యాణ్

## త్వరగా కోలుకోవాలని జనసేన ఆధ్వర్యంలో పూజలు

**- చంద్రబాబు 76 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని**

**కేక్ కట్టింగ్, పేదలకు ప్రసాదం పంపిణీ**



**కుప్పం సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న సందర్భంగా ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆ పార్టీ నేతలు ఆకాంక్షించారు. అనంతరం ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కుప్పం జనసేన పార్టీ ఇంచార్జీ, కాణిపాకం ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పవన్ మహేష్, పాండు, నవనీత, సురేష్, చంద్ర, హంసగిరి, బాలాజీ, పవన్ కుమార్, బిజెపి కుప్పం మండల అధ్యక్షుడు తులసినాథ్, మునిరాజు రాహుల్ విజయ్ దేవరాయన్, జనసేన పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు కడుపు నింపే పథకం అన్న క్యాంటీన్

## టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి



**వేముల సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని కేవలం ?5లకే అందించే లక్ష్యంతో అన్న క్యాంటీన్లను టిడిపి ప్రభుత్వం పునరుద్ధరించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి పేర్కొంటూ, చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రివ నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన సందర్భంగా పులివెందులలోని అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కేకును టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి కేక్ కటింగ్ చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లో ఉచిత భోజనం అందించడం జరుగుతుంది. అందులో భాగంగా అన్నా క్యాంటీన్లోకి వెళ్లి పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు మాజీ కౌన్సలర్ షాహిద ,హజ్ కమిటీ డైరెక్టర్ మహబుబ్ బాషా నల్ల గారి భాస్కర్ రెడ్డి, వేముల మండల టిడిపి నాయకులు పులివెందుల టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధాన్యాల సేకరణ



**సింహాద్రిపురం- సూర్య వాస్తవం:** సింహాద్రిపురం లోసోమవారం మహిళలలు బాలికలు 12 దాన్యల పతి గొలుసు అంటూ వీధి వీధి తిరుగుతూ ధాన్యాలను సేకరించారు. వచ్చే నెల మే 1 నమొలకల పౌర్ణమి సంపద గౌరీ వైశాఖ పౌర్ణమి కూర్మ జయంతిబుద్ధజయంతి పేరిట సమూహికంగా మహిళలు భక్తి శ్రద్ధలమధ్యవేడుకలను నిర్వ హిస్తారు. మొలకల పౌర్ణమి కి 12 రోజులముందు ఆలయాల ఆవరణ ఇండ్ల పరిసరాల ల లో 70.80కుంపట్లలో సేకరించిన 12 రకాల ధాన్యాలను మొలక పెడుతారు. వీటిలో ఏ ధాన్యం ఏపుగా పుష్టిగాపెరగ నున్నదో వాటిని ఖరీపు లో రైతులు ఆ పంటను సాగు చేయడం అనావాయితీగా వస్తుంది ఈ రోజు సాయంకాలం,కుమ్మరి వారివద్ద నుంచి కుంపట్లుతెచ్చి పసుపు కుంక మాతో పూజచేస్తారు. మంగళవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వ హించిమొలక లను పెడుతారు .ఇలా 12 రోజులపాటు ఆయా ప్రాంతాల లో మొలకల వద్ద గౌరమ్మ మరియు అమ్మవారి పాటలను కీర్తిస్తారు మొలకల పూర్ణిమ నకుంపట్లు ను బ్యాండు మేలాలతపేట్ల నడుమ ఊరేగింపుగా వెళ్ళి ఆలయాల వద్ద కాయ కర్పూరం సమర్పించి అక్కడపెడుతారు. ఇలాసింహాద్రిపురంగురజాల బిదినం చర్ల చార్లోపల్లితదితర గ్రామాల లో పూర్వీకలనుంచి సంప్రదాయ బద్దంగా ఈ వేడుకలను నిర్వ హించడంఅనవాయితీగా వస్తోంది. మొలకల పౌర్ణమి మే 1 శుక్ర వారం జరగ నున్నదనితెలిపారు.


# ఘనంగా ముఖ్యమంత్రి 76 వ జన్మదిన వేడుకలు



**సూర్య వాస్తవం తనకల్లు:** శ్రీ సత్య సాయి జిల్లా మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా మండల కన్వీనర్ తోట్టి రెడ్డి శేఖర్ రెడ్డి తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు,అభిమానులకుప్రజలకు పంచిపెట్టారు, ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పాలు బ్రెడ్,పండ్లు పంపిణీ . చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నవ్యాంధ్ర సృష్టికర్త ఆంధ్రుల అభిమాన నాయకుడు, అపర చాణిక్యుడు, సాంకేతిక విప్లవాన్ని సామాన్యుడికి చేరువచేసిన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అభివృద్ధి, సంక్షేమం,టెక్నాలజీని మేలవించి ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైనబాటలు వేశారన్నారు. 76 ఏళ్ల వయసులోనూ అలుపెరిగనీ శ్రామికునిగా,క్రమశిక్షణకు మారుపేరుగా ఆయన ప్రస్థానం అద్వితీయం. తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన చంద్రబాబు ధార్మికత నేటి సమాజానికి దిక్సూచి. ప్రపంచ స్థాయి సంస్థలను ఆంధ్ర రాష్ట్రానికి రప్పించి అభివృద్ధి జరిగితేనే సంక్షేమ సాధ్యమని, ఏకైక రాజధాని అమరావతిని అభివృద్ధిని తన జీవితాశయంగా మార్చుకున్న రాజనీతి కోవిందుడు చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ శోభ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

### అంబికా లక్ష్మీనారాయణ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి ,రంగా



**పామిడి- సూర్య వాస్తవం** నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అనంతపురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి రంగా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు కేక్ పంచుకుంటూ చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. ఆయన అపారమైన అనుభవం, దార్శనికత వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# దార్శనికుడు సీఎం చంద్రబాబు నాయుడు

## అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా రంజక పాలన




**పులివెందుల సూర్య వాస్తవం:** సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా పులివెందుల నియోజవర్గంలో సంబరాలు భూమిరెడ్డి ఉమాదేవి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో పులువెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ ఇంటి నందు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి కార్యకర్తల తో కలిసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం సువర్ణాంధ్ర ప్రదేశ్ గా అవతరించనుందని పేర్కొన్నారు. విజన్ ఉన్న నాయకుడిగా తన ఆలోచనలు సంకల్పాన్ని సజీవంగా మార్చే మహాశక్తి చంద్రబాబు అని అభివర్ణించారు. విజన్ -2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకో వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా తీసుకొస్తూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తున్నా రు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘన చరిత్ర కూటమి ప్రభుత్వానికి అన్నారు. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేయాలని లక్ష్యంతోముందుకెళుతున్నామన్నారు. అలాగే ప్రజా నాయకుడు, అన్న ఎన్టీఆర్ ఆశయాలు అందిపుచ్చుకొని కూటమి పాలన సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లుమడి భూముల రీ సర్వే గ్రామసభలో మాట్లాడుతున్న సింగనమల తహసిల్దార్ శేషారెడ్డి





**శింగనమల: సూర్య వాస్తవం:** సింగనమల మండలం కల్లమడి గ్రామంలో భూ యాజమానుల సంతృప్తి ధ్యేయంగా భూముల రీ సర్వే విధానాన్ని సమూలంగా మార్చివేసి నూతన విధానంలో భూ సర్వే చేపట్టడం జరుగుతుందని తహసిల్దార్ శేషారెడ్డి శనివారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో నిర్వహించిన రీ సర్వే గ్రామసభలో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు తహసిల్దార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రీ సర్వే చేయబడుతున్న గ్రామాలలోని యాజమానులకు భూముల రీ సర్వే జరుగు తేది సమయం ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారానే కాకుండా ఎస్ ఎం ఎస్ ఫోన్ కాల్స్. లేదా వాట్సాప్ ద్వారా సందేశం ఇవ్వ పడుతుందని తెలిపారు. భూ యాజమాన్ల ముందస్తు సమాచారం మేరకు నిర్వహించే ర్యాలీ. గ్రామసభకు హాజరు కావాలన్నారు. రీ సర్వే చేయడం వలన ప్రతి భూ యాజమానికి రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖచ్చితమైన కొలతలు స్పష్టమైన విస్తీర్ణంతో నూతన భూ రికార్డులు తయారవుతాయి అన్నారు.

ఈ కార్యక్ర మంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి, గ్రామ సర్వేయర్ విఆర్ఓ భూముల యాజమానులు, ఇంకా కల్లుమడి గ్రామ పెద్దలు టిడిపి సీనియర్ నాయకు డు కె. ఓబిరెడ్డి, శశిందర్ నాయుడు హెచ్.ఎల్.సి చైర్మన్ ఓబుల్, డీలర్ కంబగిరి, హెచ్ ఎల్సి డైరెక్టర్ మల్లికార్జున, రోడ్డు కాంట్రాక్టర్ నటరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్, బల రంగయ్య, శేఖ రప్ప, శంకర, మధు, ఇంకా తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నవ్యాంధ్ర శిల్పి, అలుపెరుగని

# ప్రజాసేవకుడు చంద్రబాబు నాయుడు

## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారెడ్డి భరత్ రెడ్డి



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మార్కెట్ యార్డ్ వేదికగా నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా మారెడ్డి భరత్ రెడ్డి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. ఆయన అపారమైన అనుభవం, దార్శనికత వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో పులివెందుల నియోజక వర్గ అభివృద్ధికి తామంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు 82% ఉత్తీర్ణత

## ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థుల ప్రభంజనం



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందులలోని వైయస్ వెంకట్ రెడ్డి, మెమోరియల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ అత్యుత్తమ ఫలితాలలో ఫస్టియర్ లో జిల్లాలో 82% అలాగేజిల్లాలో థర్డ్ ప్లేస్ 83%సత్తా చాటుకోవడం జరిగిందని కళాశాలప్రిన్సిపాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాశాల ప్రాంగణంలో విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను అభినందిస్తూ ముందు ముందు ఉన్నత చదువులు చదువులు చదివి అటు కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2025-26 సంవత్సరానికి సంబంధించి కళాశాల నుండి మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 199 మంది ఉత్తీర్ణులై 82% ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇది గత సంవత్సరాలతో పోల్చితే మంచి ఉత్తమ ఫలితాలు నమోదు అయ్యాయన్నారు.ప్రతిభ కనపరచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. అలాగే ఈ విధంగా జిల్లాలోనే అత్యధిక ఫలితాలను సాధించిన అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి.ఎస్. అనిత, వై. నాగేంద్ర మ్మ, వై. రామచంద్రారెడ్డి, ఎమ్. బాలదస్తగిరి, టి. రామయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా ముఖ్యమంత్రి

## చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**బ్రహ్మంగారిమఠం సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, పూజ శివయ్య యాదవ్,ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, ,తిప్పన జయరామ నాయుడు, మేకల సుధాకర్,నాగయ్య,రెడ్లదిన్నె నాగ ఖాదరయ్య, డాక్టర్ బాల గౌడ్ ,గంగరాజు, బోల శ్రీనివాసులు,ఇటుకుల ప్రసాద్ గౌడ్ , ఓబుగాని రాజేష్ సురేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. ఒకరికి ఒకరు తినిపించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

### జల వనరుల శాఖ మంత్రితో
### టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

## సమస్యల పరిష్కారానికి వినతి




**పులివెందుల అర్బన్ సూర్య వాస్తవం:** జల వనరుల శాఖ మంత్రి నిమ్మలరామనాయుని సోమవారం ఆయన కార్యాలయంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కలసి ఆయనకు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలం పరిధిలోని ఆర్ తుమ్మలపల్లి గ్రామ సమీపంలోని పీబీసీ కాలువపై ఏర్పాటుచేసిన కల్వర్టు పనులు పూర్తయిపై 10 నెలలు అవుతున్న ఇంతవరకు గజేంద్రనాద్ రెడ్డికి 19 లక్షలు, మల్లారెడ్డికి 15 లక్షల రూపాయలు బిల్లులు ఇవ్వక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే వారికి బిల్లులు మంజూరయ్యేటట్టు చూడాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ వారి బిల్లులను త్వరితగతిన ఇచ్చేందుకు కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మటన్, చికెన్ వ్యాపారులపై కొరడా ఝుళిపించిన అధికారులు



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండ పట్టణంలో మాంసం విక్రయాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు తూనికలు కొలతల శాఖ అధికారులు ? ఆకస్మిక తనిఖీలు రద్దీగా ఉండే చికెన్, మటన్ మార్కెట్లలో అధికారి శంకర్ నేతృత్వంలో దాడులు జరిగాయి. కిలో మాంసం కొనుగోలుపై 100 నుండి 200 గ్రాముల వరకు తక్కువగా తూకం వేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అంటే వినియోగదారుడు ప్రతి కిలోపై భారీగా నష్టపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న, తప్పుడు తూకం చూపే తక్కెడలను స్వాధీనం చేసుకున్నారు.?మోసాలకు పాల్పడిన వ్యాపారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.? ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించండి. తూనికల యంత్రాలకు ప్రభుత్వం జారీ చేసిన సీల్ ఉందో లేదో గమనించండి. సాధ్యమైనంత వరకు డిజిటల్ యంత్రాలపైనే తూకం వేయించుకోండి. అది '0' వద్ద ఉందో లేదో ముందే చూసుకోండి.?తూకంలో తేడా ఉందనిపిస్తే వెంటనే స్థానిక తూనికలు కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయండి. ?నిత్యం రద్దీగా ఉండే రోజే అధికారులు ఈ తనిఖీలు చేయడం వల్ల సామాన్య ప్రజలకు కొంత మేర ఊరట లభించినట్లయింది.

## విద్యార్థులు ఐటీ రంగాలలో రాణించాలి



**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకొని ఐటీ రంగాలలో రాణించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగయ్య పేర్కొన్నారు.ఐటి ఒకేషనల్ మాస్టర్ సిద్దు ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ నందు పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పది రోజులపాటు ఇంటర్నెట్ షిప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారానికి ముగిసింది.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగయ్య మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ నందు అన్ని సబ్జెక్టులతోపాటు ఒకేషనల్ కోర్స్ ఐటి మెకానిక్ వంటి ప్రత్యేక కోర్సులు విద్యార్థులకు నేర్పించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. దీంతో విద్యార్థులు ఐటీ రంగాలలో లోకి వెళ్లి మంచి ఇంజనీర్లుగా బయటకు రావాలని ఆయన కొనియాడారు.అనంతరం విద్యార్థులకు టీ షర్టు ప్రశంసా పత్రాలు టూల్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి షర్ఫుద్దీన్ రామ్మోహన్ నరేష్ ప్రదీప్ విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ



**గుడుపల్లి సూర్య వాస్తవం:** గుడుపల్లి మండల పరిధిలోని చప్పిడి గరుగులు క్రాస్ వద్ద సోమవారం గుడిపల్లి పోలీసులు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై, వాహనాలు రికార్డులు సరిగా లేనివారికి, హెల్మెట్ ధరించని వారికి, జరిమానాలు విధించారు. కుప్పం రూరల్ సీఐ జే మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గుడిపల్లి ఎస్సై శ్రీకాంత్ ఈ తనిఖీలు నిర్వహించారు. సిఐ మల్లేష్ యాదవ్ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల ద్విచక్ర వాహనదారులకు డ్రైవింగ్ సమయంలో ఆచరించాల్సిన నిబంధనలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి, పోలీసులు పాల్గొన్నారు.

# కుప్పంలో కోలాహాలంగా
# సీఎం చంద్రబాబు జన్మ దినోత్సవ వేడుకలు



స్విమ్స్ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం ఏర్పాటు
పింక్ బస్ ల ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్
హాజరైన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్విమ్స్ సంచాలకులు,
ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్
900 మందికి ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ
అభిమానులు, నేతల ఆధ్వర్యంలో అన్నదానం, రక్తదానం నిర్వహణ
కుప్పం చరిత్రలో తొలిసారిగా
నభూతో న భవిష్యత్ అన్న రీతిలో చంద్రబాబు జన్మదిన వేడుకలు





**కుప్పం సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో కుప్పం ఏరియా ఆసుపత్రిలో సోమవారం సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 740 మందికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు, 165 మందికి పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ఆర్.వి.కుమార్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ శిబిరంలో కార్డియాలజీ, సిటి సర్జరీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, జనరల్ సర్జరీ, సర్జికల్ అంకాలజి, మెడికల్ అంకాలజి, రేడియేషన్ అంకాలజి, కమ్యూనిటీ మెడిసిన్, రేడియాలజీ తదితర విభాగాల వైద్యులు వైద్యసేవలందించారు. రెండు పింక్బస్సుల ద్వారా మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు,



మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,పీకేఎం చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, మాజీ ఎమ్మెల్సీ మరియు మాజీ బోర్డు సభ్యులు గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఏరియా హాస్పిటల్ కమిటీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, నాయకులు డాక్టర్ సుధీర్, స్విమ్స్ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కోలాహాలంగా చంద్రన్న జన్మదిన వేడుకలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలను అపార్టీ నేతలు కోలాహలంగా నిర్వహించారు. ఆయన పేరిట దేవాలయాలలో, మసీదు, చర్చిలలో ప్రార్థనలు చేయించారు. ట్రాక్టర్లు బైక్ ర్యాలీలతో కుప్పం పట్టణంలో హోరెత్తించారు. కుప్పం చరిత్రలో ఇంతవరకు కనీ వినీ ఎరుగని రీతిలో చంద్రబాబు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా ఆ పార్టీ శ్రేణులు నిర్వహించాయి. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఉడా అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ఇతర పార్టీ నేతలతో కలిసి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో హుషారుగా పాల్గొన్నారు.

## కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం
### ద్రావిడ విశ్వవిద్యాలయంలో కేంద్రం ఏర్పాటు



**కుప్పం సూర్యవాస్తవం:** కుప్పం నియోజకవర్గంలో విద్యా అభివృద్ధి కోసం కీలకమైన మరో ముందడుగు పడింది. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో కేంద్రీయ విద్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయన జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ నేతలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు,కడ పిడి వికాస్ మర్మత్, ఇతర నేతలు ఈ కేంద్రీయ విద్యాలయం ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం కేంద్రంగా ప్రారంభించిన ఈ కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ప్రారంభించబడ్డాయని సంబంధిత అధికారులు తెలిపారు.

## భీమవరంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా
### కేక్ కట్ చేసి సంబరాలు... కార్యకర్తల ఉత్సాహం వెల్లివిరిసింది
### ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోను బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం

**నాయుడుపేట - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయుడుపేట మండలం భీమవరం గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మండల ఏఎంసీ డైరెక్టర్ గోను బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సీఎం జన్మదినాన్ని సంబరంగా జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను గ్రామ స్థాయిలో అమలు చేయడమే పార్టీ కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, నెలవల నాగరాజు, పంచేటి పెంచలయ్య, అంకయ్య తో పాటు ఉపాధి హామీ పథకం కింద పనిచేసే సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భీమవరం గ్రామంలో జరిగిన ఈ వేడుకలు నాయకుడిపై ఉన్న అభిమానానికి, పార్టీ ఐక్యతకు ప్రతిబింబంగా నిలిచాయి.

## నూతన తారు రోడ్డును ప్రారంభించిన
### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి సూర్య వాస్తవం:** గుత్తి మండలం ధర్మపురం గ్రామానికి వెళ్లే రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉం డి ప్రజల రవాణా సౌకర్యానికి ఇ బ్బంది కలుగుతున్న నేపథ్యంలో గుంతకల్ నియోజకవర్గం శాసనస భ్యులు గుమ్మనూరు జయరాం మ రియు ఆయన తనయుడు యువ నేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఇటీవల దాదా పుగా కోటి రూపాయలతో కరెంట్ ఆ ఫీస్ నుండి ధర్మాపురం వరకు తార్ రోడ్డును నిర్మించడం జరిగింది తారు రోడ్డు నిర్మాణం పూర్తయిన సందర్భం గా ఈరోజు గుంతకల్ నియోజకవ ర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జ యరాం మరియు ఆయన తనయు డు గుమ్మనూరు ఈశ్వర్ కార్యకర్త లు మరియు నాయకులు మధ్యన ఘనంగా తార్ రోడ్డును ప్రారంభించి ప్రజలకు రోడ్డును అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల మ రియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు ధర్మాపురం గ్రామ ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెగా ఫుడ్ పార్కులను ఏర్పాటు చేసి ఆహార వృథాను అరికట్టాలి

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు**




భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ . పెరుగుతున్న పునర్వినియోగపరచలేని ఆదాయం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ వృద్ధికి ఆజ్యం పోసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. ప్రపంచంలో భారతదేశం పాల ఉత్పత్తిలో మొదటి స్థానంలో, పండ్లు, కూరగాయలు, చేపల ఉత్పత్తిలో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమకు ముడి పదార్థాల వనరులు దేశంలో సమృద్ధిగా ఉన్నాయి. అయినప్పటికీ, ప్రాసెసింగ్ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు సాంకేతికత లేకపోవడం వల్ల దేశంలో సహజ ఉత్పత్తులు 2-5% కంటే తక్కువ ప్రాసెస్ చేయబడుతున్నాయి. సరైన ప్రాసెసింగ్ విధానం లేనప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు దాదాపు 25-30 శాతం వృధా అవుతుందని అంచనా వేయబడింది. దేశంలో పాడైపోయే ఉత్పత్తులలో ఏడు శాతం మాత్రమే ప్రాసెస్ చేయబడుతున్నాయి, యుఎస్ లో 65 శాతం, ఫిలిప్పీన్స్ 78 శాతం, చైనా 23 శాతం వంటి దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ సామర్థ్యాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గ్రహించాలి, ప్రభుత్వం ఈ రంగం వృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చెప్పటాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తుల జీవితకాలం పెంచడం, విలువ జోడింపు ప్రోత్సహించడం భవిష్యత్తులో వ్యవసాయ రంగాన్ని సజీవంగా ఉంచుతుంది.

# ప్రజాసేవకు ప్రతీకగా సీఎం జన్మదిన వేడుకలు

### రక్తదానం - అన్నదానం - చీరల పంపిణీతో సేవా సందేశం విస్తరణ
### పేదవాడి చెంతకు చేరిన సంక్షేమం... గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఉత్సాహ వాతావరణం
### కార్యకర్తల ఐక్యత - సామాజిక బాధ్యతకు నిదర్శనం అయిన వేడుకలు
### ఆలయాల్లో ప్రత్యేక పూజలు... నాయకుడి దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు

**నాయుడుపేట సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ శ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు సంబరాలకే పరిమితం కాకుండా, సేవా దృక్పథానికి ప్రతీకగా నిలిచాయి. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన చంద్రబాబు నాయుడు 48 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో రాష్ట్రానికి అపూర్వమైన దిశానిర్దేశం చేశారని తెలిపారు. 76 ఏళ్ల వయసులోనూ యువకుల ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

**యువత సేవా తపనకు ప్రతీకగా రక్తదాన శిబిరం**

నాయుడుపేట పట్టణంలోని సిఎస్ తేజ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి ప్రాణాన్ని కాపాడే మహోన్నత కార్యక్రమంలో యువత ముందుండడం సమాజానికి ఆదర్శమని ఎమ్మెల్యే ప్రశంసించారు.

**అన్నదానంతో పేదలకు భరోసా**

నాయుడుపేట పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద పేదలు, కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని నాయకులు పేర్కొన్నారు.

**మహిళలకు చీరల పంపిణీ**



పెళ్లకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులకు అన్నదానం నిర్వహించి మానవతా విలువలను చాటారు.

**పార్టీ కార్యాలయాల్లో ఉత్సాహభరిత వేడుకలు**

పెళ్లకూరు మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు.

**పార్టీ బలోపేతానికి పిలుపు**

పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజయశ్రీ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ రఫీ, మండల టిడిపి అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిట్టేటి చెంచయ్య, కురుగొండ పిఎసిఎస్ చైర్పర్సన్ డాక్టర్ దారా అంకయ్య, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, నాయకులు నెలవల రాజేష్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను బాబు , కట్టా వెంకటరమణారెడ్డి, పెసల కిషోర్ బాబు, కరీంబాయి చెంచయ్య, పోట్లపూడి రాజేష్, జివిఆర్ నాయుడు, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, అవధానం సుధీర్, గూడూరు సుధీర్ రెడ్డి, పలుకూరు ముత్యాలయ్య, జువ్వలపాటి మస్తాన్, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, పరస రాజా, నిత్య కృష్ణారెడ్డి, వినుకొండ ధనంజయ, మైలారి రాజశేఖర్, ఆబోతుల బాబు,మొండెం బాబు, చెందేటి సుజాత, తుపాకుల కన్నెమ్మ, ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, వాకిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**సేవే నిజమైన కానుక**

చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ప్రజల్లో విశేష స్పందనను తెచ్చింది. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే నాయకుడికి అందించే గొప్ప